**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 37 మంగళవారం, సెప్టెంబరు 3, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




# వరద విధ్వంసం

**భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తం**

- సోమవారం వాన కాస్త తెరిపినిచ్చినా తగ్గని ముంపు ప్రభావం
- ఖమ్మంలో సర్వం మున్నేరార్పణం.. కట్టుబట్టలతో మిగిలిన జనం
- వరంగల్, నల్లగొండ జిల్లాల్లోనూ చాలా చోట్ల వరద విధ్వంసం
- వరద తాకిడికి కూలిపోయిన ఇళ్లు.. తడిసిపోయిన నిత్యావసరాలు
- వందల గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లు.. నీట మునిగిన పంటలు
- జనావాసాల్లో నిలిచిన నీటిని తొలగిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం
- ఖమ్మం జిల్లాలో బాధితులకు డ్రోన్లతో ఆహార పొట్లాల పంపిణీ
- క్షేత్రస్థాయిలో ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రులు
- వర్షాలతో దెబ్బతిన్న జిల్లాల్లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ బృందం
- ముందస్తు సమాచారం లేకనే వరదల్లో చిక్కుకున్నామంటున్న బాధితులు

హైదరాబాద్ : మూడు రోజుల పాటు కురిసిన కుండపోత వానలు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాయి. వందల గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకుపోయాయి. అనేక చోట్ల చెరువులు, కాలువలకు గండ్లు పడ్డాయి. లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఏకబిగిన కురిసిన వానలతో జనావాసాల్లోకి వరదలు పోటెత్తడంతో వేలాది ఇళ్లు నీటమునిగాయి. సామగ్రి, నిత్యావసరాలు పాడైపోయాయి. ద్విచక్ర వాహనాలు, కార్లు దెబ్బతిన్నాయి. సోమవారం మధ్యాహ్నం సమయానికి వర్షాలు తగ్గుముఖం పట్టినా.. వరదలు ఇంకా తగ్గలేదు. ఈ క్రమంలో పోలీసులు, డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఖమ్మం జిల్లాలో తొలిసారిగా డ్రోన్ల సాయంతో వరదలో చిక్కుకున్న ప్రజలకు ఆహార పొట్లాలను అందించారు. భారీ వర్షాలతో ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాల్లో

(మిగతా 10వ పేజీలో)

## రూ.5,438 కోట్ల నష్టం

- తక్షణ తాత్కాలిక ఉపశమనంగా ఈ నిధులివ్వాలని ప్రధానిని కోరాం: రేవంత్
- వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది.. ఆందోళన వద్దు
- ఖమ్మం, సూర్యాపేటలో వర్షాలు, వరదలపై సీఎం సమీక్ష
- ఖమ్మంలో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటన.. బాధితులకు పరామర్శ



## ముంపులోనే 2 లక్షల మంది



## ఎక్కడికక్కడ ఊపందుకున్న సహాయక చర్యలు

విజయవాడ, సెప్టెంబరు 2 : కృష్ణానదికి భారీ వరద ఓవైపు, బుడమేరు ఉగ్రరూపం మరోవైపు, ఎన్టీఆర్ జిల్లాను కన్నీటి కడలిలో ముంచేశాయి. రెండురోజులుగా వణికిస్తున్న వరద ఉధృతికి సుమారు 2.70 లక్షల మంది ముంపుబారిన పడగా, సోమవారం నాటికి 70 వేల మందిని సహాయక శిబిరాలకు తరలించారు. మరో రెండు లక్షల మంది ఇంకా ముంపులోనే ఉన్నారు. వారికి ఆహారం, తాగునీరు అందించే ప్రక్రియ నడుస్తోంది. కృష్ణానదికి 11.40 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో విజయవాడ నగరంలోని

(మిగతా 10వ పేజీలో)



10లో

## ధైర్యంగా ఉండండి

- బాధితులందరినీ ఆదుకుంటాం..
- సాయమందే దాకా బెజవాడలోనే ఉంటా
- చివరి ప్రాంతాల బాధితులకూ సాయం: ముఖ్యమంత్రి చంద్రబాబు

## ముమ్మాటికీ మానవ తప్పిదమే: వైఎస్ జగన్

- చంద్రబాబు తన ఇంటిని కాపాడుకోవడానికే విజయవాడను ముంచేశారు
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ధ్వజం
- గతంలో ఎన్నడూ చూడని విపత్తు.. బాధితులను వారి ఖర్మకు వదిలేశారు
- చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పి.. తక్షణమే బాధితులను ఆదుకోవాలని డిమాండ్



10లో



## ఇదెక్కడి బుల్డోజర్ న్యాయం?


10లో

- నిందితుడైతే ఇల్లు కూల్చేస్తారా
- చట్ట ప్రక్రియ పాటించరా?
- పలు రాష్ట్రాల తీరుపై సుప్రీంకోర్టు సీరియస్
- మార్గదర్శకాలను రూపొందిస్తామని స్పష్టీకరణ

## తెలుగు ప్రజలను కేంద్రం ఆదుకోవాలి: రాహుల్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 : భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన తెలుగు రాష్ట్రాల ప్రజలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్‌లో డిమాండ్ చేశారు. బాధితులకు పునరావాస ప్యాకేజీలను త్వరగా అందించాలన్నారు. తెలంగాణలో పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు, సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందన్నారు. ఏపీలో వరద బాధితులను ఆదుకునేందుకు పునరావాస ప్యాకేజీని అందించాలని అక్కడి సర్కారును కోరారు.





10లో

### 26గేట్ల నుంచి

## సాగర్ నీటి విడుదల

నాగార్జునసాగర్ 26 గేట్ల నుంచి దిగువకు కొనసాగుతున్న నీటి విడుదల

# షటోకాన్ కరాటే పోటీల్లో విజేతలకు అభినందన పత్రాల బహుకరణ

జనశముద్రం న్యూస్,మధురవాడ,విశాఖపట్నం,సెప్టెంబర్2

ఇంటర్ నేషనల్ షోటోఖాన్ కరాటే అసోషియేషన్ జపాను ఆఫ్ ఇండియ ఆధ్వర్యంలో షోటోఖాన్ కరాటే అకాడమీ నిర్వహించిన బెల్ట్ టెస్ట్ లో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో కీహన్ కుమీటే, గోహన్ కుమీటే, కటా, నందు జరిగిన టెస్టులందు సీనియరు మెరిట్ విభాగంలో ఐ.గోవర్ధనీ ,యమ్ జెల్లీ జూనీయర్ విభాగంలో కీషోర్,సాయి, వికాస్, సబ్ జూనియర్ విభాగంలో బి.యస్ మిధున, యమ్.యస్. ఆక్షయ్ ఉత్తమ ప్రతిభ కనపరచిన వారందరుకీ ఆరిలోవ, వి.యస్.టి స్కూల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపల్ జి.యస్. నాయుడుగారు విద్యార్థిని, విద్యార్థుల కు బెల్టులు,సర్టిఫికెట్ల బహుకరించారించి , ఇలాంటి యుద్ధ విద్యాలైన కరాటే విద్యాలాంటివి వ్యక్తిత్వ, శారీరక ,మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగ



పడుతుందని విద్యార్థులకు సూచన లిచ్చిరి. ఈ బెల్ట్ పరీక్ష కార్య క్రమము ప్రధాన శిక్షకులు, పరీక్ష నిర్వహకులు బి.రాజు మాస్టర్ పర్యవేక్షణలో జరిగిందని కోచ్ కే.సురేష్ తెలియచేసారు.

# కని విని ఎరగని రీతిలో.. "ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్".. బర్తడే.. జనసేన కార్యకర్తలు జరపడం...!!



**- నా బర్త్ డే రోజున, పర్యావరణ పరిరక్షణ కోసం... నా కార్యకర్తలు కోటి మొక్కలు నాటి నాకు శుభాకాంక్షలు తెలపాలని కోరడం.. ఆంధ్ర రాష్ట్రానికి శుభసూచకం..!!**

**- క్లీన్ ఆంధ్ర..!!గ్రీన్ ఆంధ్ర..!! పకృతి ప్రేమికుడు, పర్యావరణ, పరిరక్షకుడు ఈ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారు..!!**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 2 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో..!! ప్రియతమ నాయకుడు, కోట్లాదిమందికి స్ఫూర్తి ప్రదాత... ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత.. "పవన్ కళ్యాణ్".. జన్మదిన సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలులొ పండగ వాతావరణం నెలకొంది, పల్లె పల్లెలో పవన్ కళ్యాణ్ అభిమానులు, కార్యకర్తలు, బర్తడే శుభాకాంక్షలు తెలిపి కేకులు కట్ చేయడం జరిగినది.

రైల్వే కోడూరు లోని రాజ్ కన్వెన్స్ నందు కార్యకర్తలు. పెద్ద ఎత్తున పవన్ కళ్యాణ్ బర్తడే చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి అతిధులుగా తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి, మరియు సతీమణి ముక్కా వరలక్ష్మి వారు, మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు రైల్వే కోడూర్.. "ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్"... తెలుగుదేశం యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి, జనసేన కార్యకర్తలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగినది.. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూర్ పంచాయతీ వర్కర్స్ తోటోలకు 83 మందికి చీరలు ఇవ్వడం జరిగినది, అంతేకాక 23 మందికి కుట్టు మిషన్ ఇవ్వడం జరిగినది, మరియు ఇల్లు కాలిపోయిన వారికి ఒక్కొక్కరికి 25 వేల రూ,, చెక్కును ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ చేతుల మీదుగా బాధ్యత కుటుంబాలకు ఇవ్వడం జరిగినది.. 100 మందికి పైగా రక్తదానం ఇవ్వడం జరిగినది..

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మండల ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్





లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,2

అన్నమయ్య జిల్లా లిరాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలంలో మూడు రోడ్లు కూడిన దగ్గర సోమవారం రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి 53 వ జన్మదినం సందర్భంగా 21 వ కేజీల కేకు కట్ చేశారు. జనసేన మండల అభిమానులు అన్నమయ్య మండలం ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పండ్లు, స్వీట్లు, పంపిణి,కేక్ కటింగ్ అనంతరం, ఆయన జ్ఞాపకార్థం ఉండాలని మొక్కలు నాటారు. కార్యక్రమానికి ఆహ్వానం ఇచ్చిన యనమల విశ్వనాథ్, నగుబోతు భాస్కర్, వెంకటేశ్వర్లు మేరకు ముఖ్యఅతిథిగా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ నాయకులు మాట్లాడుతూ తొందర్లో లక్కిరెడ్డిపల్లి మండలంలో జనసేన కార్యాలయం కూడా ఓపెన్ చేస్తున్నాము అని ఆయన అభిమానులకు తెలియజేశారు. పాల్గొని అభిమానులకు ఆప్యాయంగా పలకరించి అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు ఈసందర్భంగా జనసేన నాయకులు నిమ్మనపల్లి పవన్ కుమార్ గారికి పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి టపాకాయలు కాల్చారు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రచార కార్యకర్త యనమల విశ్వనాథ్, తెదేపా రాజంపేట పార్లమెంటు డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి ,షఫీ నాయక్, యువ నాయకులు ఆరిపుల్ల, భాస్కర్ ,లి వెంకటేశ్వర్లు , ఫకీరయ్య, భాజపా నాయకులు పెద్ద ఎత్తున అభిమానులు సంబరాలు చేశారు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులను. పెన్షన్లను. ఇంటి స్థలాలను మంజూరు చెయ్యాలి

**- బంజరు భూములను ఎస్సీ. ఎస్టీ. బిసి అయినటువంటి వారికి పంచాలి : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 2,జనసముద్రం న్యూస్


అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సి పి ఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూ నాగమ్మ. ఆధ్వర్యంలో ఈరోజు ఓబులవారిపల్లి మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేసి తాసిల్దార్ పీర్ మున్ని కి వినతి పత్రం అందజేయడం జరిగినది.. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హాజరు కావడం జరిగినది

ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ

కేంద్రంలో నరేంద్ర మోదీ 2014లో గద్దెనెక్కినపుడు వంట గ్యాస్ రూ.400 ఉండగా, నేడు రూ.950కి చేరిందని అన్నారు.నాడు లీటర్ పెట్రోలు రూ.60 ఉండగా, ప్రస్తుతం రూ.110కు, లీటర్ డీజిల్ ధర రూ.100కు చేరిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు దాదాపు 200 శాతం పెరిగాయని, కిలో బియ్యం రూ.70, కందిపప్పు రూ.210, వేరుశనగనూనె రూ.220కు చేరడం ఆందోళన కలిగిస్తున్నది విద్యుత్ చార్జీలు అధికంగా పెరిగాయన్నారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు, పేద వర్గాలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నాయే తప్ప 14 రకాల నిత్యావసర వస్తువులను చౌక డిపోల ద్వారా పంపిణీ చేయడం లేదన్నారు. చాలా కాలంగా రేషన్ కార్డులు . పింఛన్మం. మంజూరు చేయకపోగా పేదలు కష్టాలు పడుతున్నారని చెప్పారు. జనాభా గణన జరగలేదనే సాకుతో కొత్తగా రేషన్ కార్డులు . బంజర భూములను ఇచ్చేందుకు ప్రభుత్వాలు ఆసక్తి చూపడం లేదన్నారు. ధరల తగ్గింపు, రేషన్ కార్డుల మంజూరుపై సీపీఐ అధ్వర్యంలో సెప్టెంబరు 1 నుంచి 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల కార్యవర్గ సభ్యులు దేపాకు తిరుమలయ్య. సి వెంకట్ రెడ్డి. డిహెచ్చిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గార్ల నాగేశ్వరరావు. ఏరియా కార్యదర్శి మోడీ శివయ్య. మండల అధ్యక్షులు దార్ల సుధాకర్. మండల కార్యదర్శి కటారి గోపాల్. బాలాజీ నగర్ శాఖ కార్యదర్శి మల్లిక వెంకటరమణ. శివాజీ నగర్ శాఖ కార్యదర్శి వెలుగు మని. గ్రామ ప్రజలు 60 మంది పాల్గొన్నారు

# డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గొప్ప అన్నదానం




రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్,
సెప్టెంబర్ 02.

ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, అప్పారావు సర్కిల్, కాశీనగరం నందు ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో 2-9-2024 వ తేదీన ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ యువ తెలుగుదేశం పార్టీ నాయకుడు మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు వృద్ధులకు, వికలాంగులకు, బాల బాలికలకు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో వివిధ రకాల వంటలతో స్వీట్లు, పండ్లు మొదలైన వాటితో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12:30 నుండి 3 గంటల వరకు దారిలో వెళ్ళు బాటసారులు మరియు ప్రజలు సద్వినియోగం చేసుకొని సుమారు 230 మందికి పైబడి భోజనం చేశారు.జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పాణ్యం లోకేష్ బాబును అభినందించారు.ఇలాగే ఎవరైనా కుల మతాలకుఉబ్ పార్టీలకు ప్రాంతాలకు అతీతముగా అన్నదానం జరిపించదలచినచో వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను.

# ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో జనసేనపార్టీ ఇంచార్జ్ సువర్ణరాజు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి)
ద్వారకాతిరుమల , సెప్టెంబర్ 2:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ .జన్మదిన వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా ఎంతో ఘనంగా. మెగా పవన్ అభిమానులు జనసేన పార్టీ సభ్యులు ఎన్డీఏ కూటమిప్రభుత్వం నేతలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా.ద్వారకా తిరుమల మండలంలో ప్రతి గ్రామంలో సోమవారం ఉదయం గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, ద్వారకాతిరుమ గ్రామ జనసేన పార్టీ ప్రెసిడెంట్ కోట అంజనీ కుమార్,ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి, బిజెపి పార్టీ గోపాలపురం నియోజవర్గం కన్వీనర్ మైలు.వాసు, ద్వారకాతిరుమల బిజెపి పార్టీ ప్రెసిడెంట్మెట్టపల్లిమాణిక్యాలరావు,ద్వారకాతిరుమల గ్రామ ఎన్డీఏ కూటమి నాయకులు ఎక్స్ జడ్పిటిసి లక్ష్మీ రమణి శ్రీనివాస్ తనయుడు ఓం ప్రకాష్ చౌదరి, గ్రామపంచాయతీ సర్పంచ్ కుంటం స్వర్ణలత, పంచాయతీ 10వ వార్డు నెంబర్ మొయ్య. శివకుమార్, అంబటి రాజేష్ , అంబటి బ్రదర్స్ ,పాకనాటి శేషు, బొండాడ సత్తిబాబు, తేలు భరత్ కుమార్, రావెళ్ల పనింద్ర చౌదరి,తదితరులు .ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పేరుతో ఎన్డీఏ కూటమి నేతలు పూజలు నిర్వహించారు.

అనంతరం ద్వారకా తిరుమల వసంత నగర్ కాలనీలో జనసేన పార్టీకార్యాలయాన్ని, పార్టీ స్థూపాన్ని గ్రామ అధ్యక్షులు కోట అంజిబాబు నేతృత్వంలో ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం



ద్వారకాతిరుమల యుటిఎఫ్ భవనంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను సువర్ణ రాజు నేతృత్వంలో కూటమి నాయకులు, మొయ్య. శివకుమార్, బిజెపి పార్టీ ప్రెసిడెంట్ మెట్టపల్లి మాణిక్యం ఆధ్వర్యంలో కట్ చేయడం జరిగింది. అనంతరం కుంకులమ్మ అమ్మవారి గుడి వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోపల్లి గోపి, జుత్తుగా శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.అనంతరంద్వారకాతిరుమల మండలం జి. కొత్తపల్లి గ్రామం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం తో పాటు రక్తదాన శిబిరంలో కూడా జనసేన పార్టీ తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

జి కొత్తపల్లి గ్రామ అధ్యక్షుడు మధుబాబు, లోకేష్, పార్టీ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, రెడ్డి ప్రసాద్, రెడ్డి సత్యనారాయణ తదితరులతో పాటు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. డిప్యూటీ సీఎం జన్మదిన వేడుక సందర్భంగా పలువురు జనసేన పార్టీలో చేరారు.అనంతరంఐఎస్రాఘవాపురం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో పంచాయతీ ఉపాధ్యక్షుడు సుంకర ఆంజనేయులు నేతృత్వంలో జెండా ఆవిష్కరణతో పాటు 50 కిలోల కేకును కట్ చేయడం జరిగింది. సుంకర ఆంజనేయులు తో పాటు జనసేన పార్టీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం తిమ్మాపురం గ్రామంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆ తర్వాత పంగిడిగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటడం తో పాటు పుట్టినరోజు కేకును కట్ చేశారు. జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు పవన్, ఆరిఫ్ తో పాటు పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు, కూటమి నాయకులు వడ్లమూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనంతరం నారాయణపురం పంచాయతీ గోపాలపురం గ్రామంలో పసుపులేటి జానకి, శ్రీను ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటడంతో పాటు పుట్టినరోజు కేకును కట్ చేశారు. అనంతరం గున్నంపల్లి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు వీరేంద్ర, సుధాకర్, నాగు, శేఖర్ గ్రామ అధ్యక్షులు మురళి కృష్ణ తదితర జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీంతోపాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. వాడవాడలా జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# పేదల గుండెల్లో కొలువైన కొండంత దేవుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి

## -దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి లో పాల్గొన్న అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

జనసముద్రంన్యూస్:బిక్కవోలు, సెప్టెంబర్:02

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల పేదల గుండెల్లో కొలువైన కొండంత దేవుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. డాక్టర్ వైయస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం నియోజకవర్గ కేంద్రమైన అనపర్తి కెనాల్ రోడ్ లోని వైయస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో వంతెన వద్దగల వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రధాన అవసరాలైన విద్య, వైద్యాన్ని ఆరోగ్యశ్రీ, ఫీజు రిఎంబర్స్మెంట్స్ ఇచ్చి అందించడం ద్వారా వారి హృదయంలో సుస్థిర స్థానం సంపాధించికున్న స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చిస్మరణీయులని డాక్టర్ సూర్యనారాయణరెడ్డి కొనియాడారు. ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన



అందించడంలోతండ్రివారసత్వాన్నికొనసాగించారన్నారు. ఆయన వర్ధంతి రోజున కార్యకర్తలు, అభిమానులు పార్టీ శ్రేణులు స్మరించుకుని నివాళులుఆర్పించడం జరుగుతుందని

అలానే నియోజకవర్గంలోని పలుగ్రామాలు ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని ఆయన తెలియజేసారు.కార్యకర్తలు,అభిమానులు జోహార్ వైయస్సార్ అని పెద్ద ఎత్తున నినాదాలు చేసారు.

ఈకార్యక్రమంలో బలభద్రపురం గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి (సాప్ మాజీ డైరెక్టర్) గుబ్బల అలేఖ్య లాజర్ బాబు, సర్పంచ్ బుంగారామారావు,(ఎంపీటీసీ) సబ్బెళ్ళ సుజాత



వీర్రాఘవ రెడ్డి,సత్తి శ్రీనివాస్ రెడ్డి, (వార్డ్ మెంబర్లు బొడ్డు శ్రీను, కర్రి అచ్చిరెడ్డి , కొనాల రామకృష్ణారెడ్డి(మాజీసర్పంచ్) కర్రి సత్యనారాయణ రెడ్డి , (మాజీ సర్పంచ్) గొర్రిపూడి సత్యవతి సత్యం, (సొసైటీ మాజీ అధ్యక్షులు) ఎస్ వి వి సత్యనారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి,కొటాని రాంబాబు, మండ వీర్రాఘవ రెడ్డి,నల్లమిల్లి వెంకట కృష్ణారెడ్డి (పూసారెడ్డి), అందుకూరి రాజ్ కుమార్ (లిడియా గ్రేస్), నాయుడు,నాగు, డొకుబుర్ర సత్యానందం, కటకం నాగేశ్వరరావు, డొకుబుర్ర మనోహర్, తదితర వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకి మహోత్సవంలో పాల్గొన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన నాయకులు వై ప్రదీప్ రెడ్డి

జనసముద్రం న్యూస్ కోసిగి సెప్టెంబర్ 03

శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కోసిగి మండలం కందుకూరుగ్రామంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన నాయకులువైప్రదీప్రెడ్డిగారు మండల నాయకులతో కలిసి శ్రీ నరసింహ (ఈరన్న) స్వామి వారిని దర్శించుకున్నారు. సోమవారం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు పల్లకి మహోత్సవ కార్యక్రమానికి హాజరైన వై ప్రదీప్ రెడ్డి ని, గ్రామ పెద్దలు/వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు బెట్టనగౌడ్ స్వాగతం పలికారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయ అర్చకులు ప్రదీప్



రెడ్డిగారికిశాలువాకప్పి,ఫల, పుష్ప,తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ముందుగా కౌతాళం మండలం ఉరుకుందలో వెలసిన శ్రీ ఈరన్న స్వామి వారి శ్రావణమాస ఉత్సవాలు ముగింపు సందర్భంగా స్వామి వారి పల్లకీ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కోసిగి మండలం కందుకూరు గ్రామ సమీపాన ఉన్న తుంగభద్ర నదిలో ఉత్సవమూర్తికి చక్రస్నానం నిర్వహించిన అనంతరం నది ఒడ్డున స్వామి వారు ఆసీనులై భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

- లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రివర్యులు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం
- బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్



**లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 2**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

లక్కిరెడ్డిపల్లె మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధింపులకు గురి కావడంతో బాలయోగి గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించరాని నేరమని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే బాధితులు తీవ్ర పరిణామాలుఎదుర్కోవాల్సిఉంటుందనిహెచ్చరించారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రివర్యులు ప్రభుత్వం తరఫున, తన సొంత డబ్బు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థిని చదువుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 01,వ తేదీ ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన ఇంతవరకు తమ దృష్టికి రాలేదని ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతమైతే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని సస్పెండ్చేసిఇంటికి పంపడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్త ను లక్కిరెడ్డిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



మాచర్ల జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను తాళ్లపల్లి గ్రామంలో సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మొదటగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పలుచోట్ల మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా పసుపులేటి బ్రహ్మానాయుడు మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అలాంటి వ్యక్తి ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం గా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజా సమస్యలకు తక్షణమే స్పందిస్తూ సామాన్యుడికి సైతం అందుబాటులో ఉంటూ, ప్రజలు మెచ్చిన నాయకుడిగా తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వెంకట్రామయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు బట్టు సత్యనారాయణ నాలం అమర్ నాగేశ్వరరావు పగడాల నాగేశ్వరరావు చింతకాయల ఆంజనేయులు వెంకటేష్ నాయక్ కోరబోయిన సుబ్బారావు రామారావు విద్యా కమిటీ చైర్మన్ రోజా సంతోష్ కుమార్ జనసేన పార్టీ నాయకులు సోమేశ్వరరావు కొండ నాగరాజు సంపత్తి హరీష్ జూకూరు శివ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైఎస్సార్ సేవలు.మరువలేనివి: ఉడుముల శ్రీనివాసరెడ్డి





జనసముద్రం న్యూస్:- సెప్టెంబర్ 2 , పుల్లలచెరువు

మాజీ ముఖ్యమంత్రి,దివంగతనేత డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి చేసిన సేవలు మారువలేనివని వైసిపి రాష్ట్రకార్యదర్శిఉడుముల. శ్రీనివాసరెడ్డి కొనియాడారు.

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఉడుముల శ్రీనివాసరెడ్డి, మల్లపాలెం ఎంపీటీసీ లింగంగుంట్ల రాములు,మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు.ఫీజు రీ ఎంబర్సుమెంట్ పేద విద్యార్థులకు వరం లాంటి దన్నారు.ఆరోగ్యశ్రీ పథకం వల్ల ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు.ఆ మహానుభావుని స్మరించుకోవడం మన అదృష్టమన్నారు.ఆ మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు.అనంతరం వైద్యశాలలో ని రోగులకు బ్రెడ్డు,పండ్లు పంపిణీ చేశారు

ఈ కార్యక్రమం లో ఎంపిపి కందుల.వెంకటయ్య,చాపల మడుగు సర్పంచ్టి.సత్యనారాయణరెడ్డి,వైసీపీనాయకులుఆవులకోటిరెడ్డి,కె.జానకీ రఘు,జేసిఎస్కన్వీనర్డి.వెంకటేశ్వర్లు,కె.కాశయ్య,కె.రమణారెడ్డి,బ్రహ్మానందరెడ్డి షేక్.యూసుఫ్ బాషా,డి.ఖాసీంవలి, కె.సుందరరావు,తదితరులు పాల్గొన్నారు.

# దివంగత ప్రజానేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి వేడుకలు





(జనసముద్రం ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, సెప్టెంబర్ 2:

గోపాలపురం నియోజకవర్గం ద్వారక తిరుమలలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్రెడ్డిగారి15 వర్ధంతి సందర్భంగా రాష్ట్ర మాజీ హెూ మంత్రివర్యులు తానేటి వనిత గారి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చిలికాని రాజబాబు మండల కార్యదర్శి ప్రతాపనేని శ్రీనివాసరావు (వాసు) మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ బొండాడ మోహిని వెంకన్న బాబు , జడ్పిటిసి చిగురుపల్లి శామ్యూల్ ,ఎంపీటీసి రుద్ర సూర్యకళ వెంకట శివాజీ , మండల యూత్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ పెద్దిరెడ్డి పద్మ జ్యోతి శ్రీనివాస్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అచ్యుత ఏసుబాబు పంచాయతీ బోర్డు మెంబర్ దూలపల్లి ప్రసాద్. సీనియర్ నాయకులు ఉక్కుర్తి వెంకటరావు , చిలుకూరి చంద్రశేఖర్ చిలుకూరి వెంకన్న బాబు, గుర్రాల లక్ష్మణ్. కొమ్మర ఎంపీటీసీ మానుకొండ కన్నయ్య ,రామాయణం నాగచరి , వీసం ప్రసాద్ హనుమంతు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలుగు ప్రజల్లో గుండె చప్పుడు వైయస్సార్



లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ ,2

అన్నమయ్య జిల్లాలో లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గంలో దీన్నే పాడు గ్రామంలో బెస్తపల్లి హరిజనవాడ అలియాస్ అంబేద్కర్ కాలనీ నిర్వహించిన వైయస్సార్ 15 వ వర్ధంతి లో వైయస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి, స్వీట్లు పంచి నివాళులర్పించిన ఎంపీటీసీ రౌతు సుబ్బరాయుడు, సర్పంచ్ పాములోల వలి, జోహార్ వైయస్సార్ బాటలో పయనించాలని వారు ఆశయాలను సాధిస్తామని సుబ్బరాయుడు వలి అంటూ జోహార్ పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు నివాదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు , రాంబాబు, పలపు రామంజులు, రౌతు రంగసుబ్బయ్య ,వాసు, లక్ష్మయ్య, పెద్ద పేరయ్య, ఓబులేసు, వెంకటరమణ, జయ రామ, హరి, ఆంజనేయులు, రామయ్య, నాగరాజా, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత జన నేతకు ఘనంగా నివాళులు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2.

విజయపురిసౌత్ మాచర్ల పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని విజయపురిసౌత్ వైస్సార్సీపీ అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి అన్నారు.

సోమవారం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా లాంచి స్టేషన్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన వైసిపి ముఖ్య నాయకులు మరియు విజయపురిసౌత్ వైస్సార్సీపీ అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి.ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ, పంటల బీమా, ఉచిత విద్యుత్, ఫీజు రీ ఎంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలకు రూపకల్పన చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి డాక్టర్ వైఎస్ఆర్ కృషి అన్నారు. ఆయన ఎప్పుడూ ప్రజల గుండెల్లోసజీవంగాఉంటారన్నారు.అనంతరంపులిహోర,బజ్జిపంచటం జరిగిందిఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మృత్య కారుల ప్రెసిడెంట్ ముసలయ్యా,వైస్సార్సీపీ మహిళ అధ్యక్షురాలులాకావెంకటరమణ,పూరి,సుమన్,మల్లేశ్రీను,వంస్తాను,లక్ష్మీనారాయణ,సునీల్,బీర్నిడి.రమేష్,మట్టపల్లి బ్రహ్మం,అప్పాలస్వామి,రామదాసు,ఇస్మాయిల్,భోలోక, నారి,ఫణి,అభిమానులు,

# యువ నాయకుల ఆధ్వర్యంలో పవన్ జన్మదిన వేడుకలు



జనసముద్రం న్యూస్ మాచర్ల. సెప్టెంబర్ 2.

మాచర్ల నియోజకవర్గం యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి, అక్కిరెడ్డి ల ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాచర్ల పట్టణంలోని రామా టాకీస్ థియేటర్లో పవన్ కళ్యాణ్ జన్మదిన దినోత్సవం సందర్భంగా, పవన్ కళ్యాణ్ అభిమానుల కోసం బెన్ఫిట్ షో వేశారు. యువ నాయకులు అభిమానులతో కలిసి చిత్రాన్ని తిలకించారు. థియేటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్ జన్మదిన కేక్ నుకట్ చేసి, అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉప ముఖ్యమంత్రి ఒక లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా రాజకీయంగా ముందుకు వెళ్తున్నారని, ఆయన యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. మాచర్ల మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో జనసేన అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు, యువ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణ ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రామ టాకీస్ జానీ బాబు, మదిన్, వినోద్, అనిల్, లాల, రాజు, చైతన్య, రవి జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# బిక్కవోలు లో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు..



జనసముద్రం న్యూస్: బిక్కవోలు,సెప్టెంబర్:02

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో బిక్కవోలు జనసైనికులు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ అనపర్తి నియోజకవర్గం ఇంచార్జి శ్రీ మర్రెడ్డి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా బిక్కవోలు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా మొక్కల నాటడం పర్యావరణ పరిరక్షణలో భాగముగా ఇంటికి మట్టి వినాయకులుప్రతిమలు పంపిణీ చేయడం జరిగింది ఈసందర్భంగా మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాలు కారణంగా ఆయన జన్మదిన వేడుకలకు దూరంగా ఉండాలని ప్రతి జనసేననాయకులు వరద సహాయ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పుట్టిన రోజు ఒక పండగ లాంటిదని ఈ పండగ వాతావరణం సేవా కార్యక్రమాలు జనసైనికులు చేయడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త నాగు, మండల పార్టీ అధ్యక్షులు ఇందలవీరబాబు, గ్రామశాఖ అధ్యక్షులు తోటసతీష్ ,యూత్ అధ్యక్షులు కొండబాబు, ఉప అధ్యక్షులు నూతంగి శ్రీను, నాయకులు వడ్లమూరి గోవింద్ రాజు నంద్యాలహరీష్ సూర్నిడ్డి శ్రీను నుంతంగిప్రసాద్ పులిమిశ్రీను ఎన్డీయే నాయకులు పల్లిశ్రీనివాసరెడ్డి చిట్టిబాబుచౌదరి గొర్రెలు త్రిమూర్తులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఘనంగా స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి వేడుకలు



గోకవరం. జనసముద్రం న్యూస్ సెప్టెంబర్.2

మండల కేంద్రమైన గోకవరంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు,జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ ముఖ్యఅతిథిగా తోట నరసింహం పాల్గొని గోకవరం పాత బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో బడుగు, బలహీన వర్గాలు నిరుపేదలకు ఎన్నో ఉపకారమైన సంక్షేమ పథకాలు అందించిన ప్రధాత అని ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, జల యజ్ఞం వంటి ఎన్నో పథకాలు అందించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు తోట నరసింహం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీరాంజీ, వైసిపి నాయకులు దాసరి చినబాబు, వరసాల ప్రసాద్,గుల్లా ఏడుకొండలు, మడికి మైనర్ బాబు, గోకాడ చిట్టిబాబు, బదిరెడ్డి రాంబాబు, బత్తుల శ్రీను, రైతు జోగేశ్వరరావు,తోలేటి రాంప్రసాద్,నారాలశెట్టి నరసయ్యా అక్షింతల రాజా,బిజ్జి రాజు, బత్తుల నానాజీ,పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు





జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ 53 వ జన్మదినం సందర్భంగా జీలుగుమిల్లి మండలఅధ్యక్షులు పసుపులేటి రాము ఆధ్వర్యంలో అభిమానులు మండలం నాయకులు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ అనంతరం, జీలుగుమిల్లి గవర్నమెట్ హాస్పిటల్ పండ్లు బిస్కెట్పంచి పెట్టటం జరిగింది . కార్యక్రమానికిముఖ్య అతిదులుగా జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమానుగు రవికుమార్ ప్రధానకార్యదర్శి కారటం సాయి పాల్గొని అభిమానులకు ఆప్యాయంగా పలకరించి అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు ఈసందర్బంగా జనసేన నాయకులు కార్యకర్తలు తాటియకులాగూడెం జనసేన అధ్యక్షులు రాయి సుబ్బారావు మేకల మంగరాజు మామిళ్ళ బలరాం అమృత పల్లి రవి

# 3వ తేదీన విద్యా సంస్థలకు సెలవు : పల్నాడు జిల్లా కలెక్టర్



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 2, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.

సెప్టెంబర్ 3వ తేదీ అనగా మంగళవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు వాతావరణ హెచ్చరిక నేపథ్యంలో మంగళవారం అధిక వర్షాలు కురిసే అవకాశం ఉండటం వల్ల సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. జిల్లా పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తప్పక అమలు చేయాలన్నారు.

# గుడివాడ రూరల్ మండలంలో మల్లయ్య పాలెం శానిటేషన్ పనులు.





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.02.

గుడివాడ రూరల్ మండలంలోని మల్లయ్యపాలెం గ్రామపంచాయతీ నందు తుఫాను దృశ్య ప్రజలకు సరఫరా చేయబడుతున్న త్రాగునీటి క్లోరినేషన్ మరియు గ్రామంలో చేపడుతున్న శానిటేషన్ పనులను ఎంపీడీవో కుమారి వెంకటరమణ క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈకార్యక్రమంలోఆర్డబ్ల్యూఎస్ఏఈఅట్లూరి వెంకటేశ్వరరావు , పంచాయతీ కార్యదర్శి వి.హరికృష్ణ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పి.గణేష్ కుమార్ మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ జగన్మోహన్రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నారు : ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 2, పల్నాడు జిల్లా, మాచర్ల. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నారని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మండిపడ్డారు. సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మాచర్ల లో ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న ముంపు ప్రాంతాలకు సియం చంద్రబాబు మరియు మంత్రులు నేరుగా వెళ్లి సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. అలాగే పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు దొనకొండలో ఘనంగా నిర్వహించారు





జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలో ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు అనంతరం ఈ సందర్భంగా జరిగిన అన్నదానాన్ని ప్రారంభించారు ఆ తర్వాత గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి వన మహోత్సవ ప్రాధాన్యతను డాక్టర్ లక్ష్మి వివరించారు ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ తుఫాన్ విపత్తులో అంత వయసులో కూడా మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రి అంతా నిద్రపోకుండా అధికారులతో కలిసి ప్రజలకు ఇబ్బందులు జరగకుండా ఆహారం మందులు సకాలంలో అందే విధంగా కలెక్టర్ల తో బసచేసిన ప్రజా సేవకుడు అని లక్ష్మి పేర్కొన్నారు అదేవిధంగా ఆయన స్ఫూర్తితో రాజకీయాలంటే సేవ దృక్పథంతో యువత ముందుకు వచ్చి పనిచేయాలని కోరారు అదేవిధంగా మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ప్రస్తుతం మన కూటమిప్రభుత్వంలో ఉండడం మనందరికీ గర్వకారణమని లక్ష్మి వివరించారు ఈ సందర్భంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు వలసలను నివారించేందుకు దర్శి ప్రాంతంలో హెచ్ సి ఓ సంస్థ సహకారంతో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే ఒక మంచి కార్యక్రమాన్ని దర్శి ప్రాంతంలో చేపట్టినట్టు డాక్టర్ లక్ష్మి వివరించారు ఈ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ బర్తడేసందర్భంగా మనం ప్రారంభించుకోబోతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి సూచించారు ఈ కార్యక్రమంలో దొనకొండ టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# బలభద్రపురం గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు..



జనసముద్రం న్యూస్:బిక్కవోలు,సెప్టెంబర్:02

తూర్పుగోదావరిజిల్లాఅనపర్తినియోజకవర్గంబిక్కవోలుమండలం బలభద్రపురం గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా బలభద్రపురం అడబాల వీరబాబు, కిషోర్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి..

ముందు గా పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కటింగ్ చేసి పేదల కు దుప్పట్లు ఫ్రూటీ లు పంపిణి చేశారు,పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు మొక్కలు నాటే కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా అనపర్తి నియోజకవర్గం జెనసేన సమన్వయ కర్త రేవడా నాగు,బిక్కవోలు మండల అధ్యక్షులు ఇందనాల వీరబాబు, బలభద్రపురం ఎన్డీయే ప్రముఖనాయకులు,మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లమిల్లి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసే అభివృద్ధి మరియు ఎన్డీయే కూటమి విజయానికి పూర్తి స్థాయి లో సహకారం అందించిరాష్ట్రంలో కూటమి గెలవడానికి ముఖ్య కారణం పవన్ కళ్యాణ్ అని అన్నారు. జనసేన నాయకులు కార్యకర్తలు బలభద్రపురం గ్రామం లో ర్యాలీ గా వెళ్లారు...

ఈ కార్యక్రమం లో ఎన్డీయే నాయకులు నల్లమిల్లి సుబ్బారెడ్డి (దత్తుడు సుబ్బారెడ్డి) ఎంపీటీసీ చిన్నం వీరరాఘవరెడ్డి, మల్లిడి కనకప్రసాద్ రెడ్డి (రంగంపేటదొరబాబు),నల్లమిల్లి సుబ్బారెడ్డి (కాయగూరలు సుబ్బారెడ్డి) మండ బ్రహ్మారెడ్డి, పలువురు నాయకులు మరియు బీజేపీ సీనియర్ నాయకులు,కాటేసింహాచలంమరియు ఎన్డీయే కార్యకర్తలు నాయకులు,ప్రజలు పాల్గొన్నారు..

# దీన్ని పాడు గ్రామంలో వైసిపి నేత యువ నాయకులు జన్మదిన ఘనంగా



లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్, 2 లక్కిరెడ్డిపల్లి మండలంలో దీన్నే పాడు గ్రామంలో ఇన్చార్జి అయిన గజేంద్ర రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామ ప్రజలు 22 కేజీలు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు గ్రామంలో ఉన్న వైసిపి కార్యకర్తలు ఆయనకు నిర్మించి బాణ సంచార్లతో ఆనందం వ్యక్తం చేశారు ఆయన ఆరోగ్యం బాగుండాలని గుడికెళ్లి ఆయన పేరు మీద అర్చన చేపించారు వారు కమిటీ ఆంజనేయులు, చుక్క రాంబాబు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత- ఆరోగ్య భీమాల పై శిక్షణ కార్యక్రమం




జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 2,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం.

దుర్గి మండల పరిధిలోలోని హరిత రాయబారులకు 02-09-2024 సోమవారం నాడు " మండల పరిషత్ కార్యాలయం నందు ఆరోగ్య భీమా మరియు ఆర్థిక అక్షరాస్యత" అంశాల పై ఐటీసీ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో మండల స్థాయి అవగాహనా కార్యక్రమాన్ని మండలపరిషత్ కార్యక్రమం లో ఏర్పాటు చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిలుగా మండల అధ్యక్షులు ఏచూరి సునీత సాయి శంకర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మి నారాయణ గుప్తా విచ్చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లోఎంపీపీ మాట్లాడుతూ అందరూ భీమా లను నమోదు చేయించుకోవాలని తెలుపుతూ, ఒక సంవత్సరానికి హరిత రాయబారులకు భీమా సొమ్ము ను తన సొంతంగా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ట్రైనర్ బొల్లయ్య మాట్లాడుతూ హరిత రాయబారులకు చేసే పనిలో మెలుకువలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ముద్ర యోజన (పియంయంయంవై), ప్రధానమంత్రి సూరక్ష భీమా యోజన (పియంఎస్ బివై), ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన (పియంజెజెవై), పథకాల ప్రయోజనాలను వివరించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందడం తో పాటు ప్రతి ఒక్కరూ పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో సి ఓ మాడెబోయిన గురు ప్రసాద్, స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ బెంజిమెన్, మండలంలోని క్లాప్ మిత్రాల పాల్గొన్నారు.

# ఓపెన్ కాస్ట్ ఆశతో భూములు కొని నిండా మునిగామే!







జన సముద్రం దినపత్రిక ప్రతినిధి,సెప్టెంబర్ 2,

మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో సింగరేణి గోలేటి ఓపెన్ కాస్ట్ త్వరలోనే ప్రారంభం కానుండడంతో నష్టపరిహారం అధికంగా వస్తుందని గంపెడంత ఆశతో లక్షలు వెచ్చించి ఎకరాల కొలది భూములు కొనుగోలు చేశారు. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ గ్రామపంచాయతీ లోని అబ్బాపూర్ గ్రామంలో సింగరేణి కొనుగోలు చేసిన 11 ఎకరాల 17 సెంట్ల భూమికి ప్రభుత్వ రేటు ప్రకారం ధరణి సైట్లో ఒక ఎకరానికి 1,12,500 వుండగా అదనంగా రెండు వంతులు కలిపి అనగా 1,12,500ఐ3=3,37,500 కాగా అదనంగా 12 శాతం అడిషనల్ మార్కెట్ వ్యాల్యూ మరియు సోలేటీయం యాడ్ చేసిన కూడా ఎకరానికి 5 లక్షలు మించడం లేదు.

ఈ విధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో మార్కెట్ వ్యాల్యూ ధరణి సైట్ లో పరిశీలించగా మాదారం త్రీన్ క్లయిన్ లో 1,87,500 వుండగా తాండూర్ లో 2,25,000 వేలుగా ఒక ఎకరానికి ఉంది. మాదారం త్రీ ఇన్క్లైన్లో ఓపెన్ కాస్ట్ ప్రభావంతో అధిక లాభం పొందవచ్చునని కరీంనగర్, గోదావరిఖని,మంచిర్యాల, బెల్లంపల్లి, సోమగూడెం, దుబ్బగూడెం తదితర గ్రామాల నుండి వచ్చి లక్షల రూపాయలు వెచ్చించి ఒక గుంట 50 వేల నుండి 70 వేల రూపాయల వరకు బాండ్ పేపర్లతో కొనుగోలు చేస్తున్నారు. ఒకవేళ నష్టపరిహారం చెల్లించవలసి వస్తే అసైన్డ్ భూమి పట్టా ఓనర్ కి వెళ్తుందని ఎవరు గమనించడం లేదు. గతంలోనే సింగరేణి జిఎం మాదారం త్రీ ఇన్ క్లయిన్, పోచంపల్లి గ్రామాలలో సందర్శించి పిట్ట గుడిసెలకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించమని గతంలోనే ఒక ప్రకటన ప్రెస్ కు రిలీజ్ చేశారు. ఇంకొందరు పట్టా భూములలో రెండు గుంటలు చొప్పున కొనుగోలు చేసి రెండు గదులు నిర్మించి పదుల సంఖ్యలో అమ్మకానికి పెట్టారు. ఇతర జిల్లాల వారే కొనటం విశేషం కాగా స్థానికులు మాత్రం భూముల అమ్ముకుంటూ లక్షలు వెనకేసుకుంటున్నారు. ఓపెన్ కాస్ట్ లో భూములు పోతే సింగరేణి ఉద్యోగం తో పాటు ఒక ఇల్లు నిర్మించి ఇస్తారని అమాయకులను నట్టేట ముంచుతున్నారు.

ప్రభుత్వ, ఫారెస్ట్,పట్టా భూములు డ్రోన్ కెమెరాలో వీడియోలతో పాటు మ్యాప్స్ ఉన్నాయని, ఎంవీకే, 1,2,3, భూగర్భగనులలో 30 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు సింగరేణి అధికారులు గతం లోనే గుర్తించినప్పటికీ గోలేటి, ఎంవీకే , ఓసీపీ ల కోసం సింగరేణి అధికారులు కసరత్తు చేస్తున్నప్పటికీ మొదటగా గోలేటి ఓపెన్ కాస్ట్ప్రారంభమవుతుందనిఅదికారులుచెబుతుండగా ఇతర జిల్లాల ప్రజలు ఎందుకు భూములు కొని నష్టపోతున్నారో మండల ప్రజలకు అర్థం కావడం లేదు.

# శ్రీకృష్ణ భగవాన్ పల్లకీలో ఊరేగింపు పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





జనసముద్రం జిల్లా ప్రతినిధి:

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు26-08-2024 నుండి 02-09-2024 వరకు 8 రోజులు వీధి ఉత్సవ పందిరిలో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఈరోజు శ్రీకృష్ణ భగవానుడిని పల్లకీలో భువనగిరి పట్టణంలోని పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం చేయడం జరుగుచున్నది

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,పోత్నక్ ప్రమోద్ కుమార్,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జహంగీర్ కూర వెంకటేష్,,కౌన్సిలర్లు వడిచెర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, కై రాంకొండ వెంకటేష్ ,పచ్చాల జగన్మోహన్ మాజీ కౌన్సిలర్ తాడూరి నరసింహకాంగ్రెస్నాయకులుతంగళ్ళపల్లిరవికుమార్ నక్కల ఆదినారాయణ నరసింహ బీస్కుంట్ల సత్యనారాయణ ,పట్టణ కాంగ్రెస్ నాయకులందరూ రోటరీ క్లబ్ అధ్యక్షుడు కరిపే నర్సింగ్ రావు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది

ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు భువనగిరి చేర్యాల జనగాం తొర్రూరు ఎలుకతుర్తి హైదరాబాద్ హుజురాబాద్ శాఖల నుండి పాల్గొనడం జరిగినది దేవేందర్ శంకర్ లక్ష్మీనారాయణ నాగరాజు భాస్కర్ శశికాంత్ కుమార్ లత, లలిత ధనలక్ష్మి మొదలగువారు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కలియుగ మొదట్లో దేశవ్యాప్తంగా చేసేవారు ఇప్పుడు ఇండ్లకు మాత్రమే పరిమితి అయింది అలా కాకుండా పూర్వ వైభవాన్ని తీసుకొని రావడానికి ప్రతి ఏటా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు 11 రోజులు నిర్వహిస్తున్నామని తెలిపినారు.

# భువనగిరి లో ఘనంగా ఎల్ఐసి 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





జనసముద్రం జిల్లా ప్రతినిధి:

స్థానిక భువనగిరి ఎల్ఐసి కార్యాలయంలో భారతీయ జీవిత బీమా 68వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ బర్రె జహంగీర్, అధ్యక్షులు కూర వెంకటేష్ దకురి ప్రకాష్ హాజరు కావడం జరిగింది. ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మన దేశంలో ఎల్ఐసి చేస్తున్నటువంటి సేవలను గుర్చి కొనియాడారు అదే విధంగా ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ అవసరమని వారు గుర్తు చేస్తూ పాలసీలుమెచ్యూరిటీఅయినతర్వాతపాలసీదారులకు సక్రమంగా ఎల్ఐసి సేవలు నిర్వహిస్తుందని దేశానికికూడాఎల్ఐసిసేవలుచాలాఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు అనంతరం బ్రాంచ్ మేనేజర్ శ్రీ బలరాం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరమని ప్రజలు ప్రస్తుతం వాళ్ళంతట వాళ్లే అవగాహన కల్పించుకొని పాలసీలు తీసుకుంటున్నారని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు ఏవో బాను తో పాటు స్టాఫ్ నాయకులు బోడ కృష్ణయ్య కొప్పు వెంకటేశం వినోద్ మరియు భగవంతు లియాఫీ జోనల్ నాయకులు శ్రీ అన్నం వీరారెడ్డి బ్రాంచ్ అధ్యక్షులు కరకాల సుదర్శన్ డివిజన్ నాయకులు అబ్బ గాని వెంకట్, ఎదునూరి మల్లేష్ పెంట చంద్రమౌళి నమిలే రామచందర్ రాంపల్లి వెంకటయ్య బి అంజయ్య బి రాము నాయక్ మసిరెడ్డి లింగారెడ్డి అన్నం చంద్రకళా రెడ్డి శోక మహేష్ వెంకట్ నాయక్ శ్రీను కైరం కొండ వెంకట్ బోయిని సత్యనారాయణ వలందాస్ పరమేష్ స్టాఫ్ నాయకులు కరుణ నిది శంకర్ జాదవ్ సంగీత రావు గడ్డం చెంద్ర మౌళి శ్రీమతి మాధురి జి.వెంకటేశ్వర్లు ది వై శ్రీనివాస్ జి. వెంకటేష్ శ్రీమతి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ మండపాలతో సమావేశం ..



జన సముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి పట్టణంలో ఎస్ఎల్ ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ లో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో భువనగిరి ఉత్సవ సమితి సలహాదారులు శ్రీనివాస్ గౌడ్ దేవరకొండ నరసింహ చారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు భువనగిరి గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఒక్క గణేష్ మండపం ముందు ప్రజారోహణ కార్యక్రమం ముందుగా పూజ చేసి గణపతి ప్రస్థాపన కార్యక్రమం చేయాలని అదేవిధంగా నవరాత్రులలో ఒక రోజు కచ్చితంగా గోపూజ మండపాల వద్ద జరగాలని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో నియమ నిబంధనలతో భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనలో ఉండాలని ప్రతి ఒక్క గణేష్ మండపాల వద్ద ఉత్సవ సమితి ఎప్పుడు అందుబాటులో ఉంటుందని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు జరిగిన ఉత్సవ కమిటీకి తెలియజేసే ప్రతి విషయంలో స్పందించి ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులతో మాట్లాడతామని కలెక్టర్ నిర్వహించిన ఫీజు కమిటీ సమావేశంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ గారు డిసిపి ప్రతి విషయంలో సహకరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు శ్రీనివాస్ గౌడ్ దేవరకొండ నరసింహ చారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బోనాలు పట్టణంలో హిందుత్వాన్ని చాటే విధంగా కోనగిరిలో అలంకరణ భక్తిశ్రద్ధలతో 9 నవరాత్రులు ఎంతో క్రమశిక్షణగా ఉండే ఈ భువనగిరిలో ఈ సంవత్సరము కూడా అదే విధంగా ఇంకా ఘనంగా నిర్వహించాలని కోనగిరిలో భజన పెంపొందించడానికి ఆధ్యాత్మికంగా ప్రతి ఒక్కరు భజన కార్యక్రమాలు చేస్తూ ఈ సంవత్సరం అధికారులతో మాట్లాడి అందరూ భజన చేస్తూ పూజా కార్యక్రమాలు చేయాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో కొంచెం రాజు కాలియా నాగరాజు పట్నం కపిల్ వాస నర్సింగ్ నామోజు రాజుమహంకాళి సురేష్ కానుగంటి ప్రేమ్ కుమార్ బెల్లంకొండ చందు కానుకుంట్ల రమేష్ పోకల రవీందర్ నాగు నరేష్ అరుంధతి సభ్యులు ఎస్ఆర్ యూత్ సభ్యులు సర్దార్ సిద్ధార్థ యూత్ సభ్యులు వీరాభిమన్యు సభ్యులు హనుమాన్ యూత్ సభ్యులు నేతాజీ యువజన సంఘం సభ్యులు భవాని యూత్ సభ్యులు మరియు వివిధ మండపాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగానివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

జనసముద్రం జిల్లా ప్రతినిధి:

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వవర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ భువనగిరి పట్టణం నందు విద్యానగర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికిపూలదండతో బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమం నందు మాజీ ముఖ్యమంత్రి గా రాష్ట్రానికి సేవ చేసిన సేవలు కొనియాడారు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం లో పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం అందే విధంగా మరియు ఆరోగ్యశ్రీ పథకం ఎంతో పేద ప్రజలకు మేలు జరిగింది ఇయాల ఫీజు రేంజ్ మెంట్ మరియు రైతులకు రుణమాఫీ ఎంతో మందికి ప్రజలకు సేవ చేసిన నాయకుడు మరువలేం మరియు పేదల జీవిగా పేద మనసుల హృదయంలో నిలిచిపోయిన గొప్ప వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు చేరువయ్యాడు ప్రజల గుండెలో నిలిచిపోయిన వ్యక్తి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు బోనగిరి ఎమ్మెల్యే మరి ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ పిట్టల





బాలరాజ్ అధ్యక్షతన మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజల కోసం సాయం చేసిన వ్యక్తి ఆరోగ్యశ్రీ కార్పొరేట్ వైద్యం వృద్ధులకు పింఛన్లు గాని రైతు రుణమాఫీ ఈరోజు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ సేవాదళ్ వైయస్సార్ గారికి పూలమాలతో ఘనంగా నివాళులర్పిస్తూ జై కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ పోతన ప్రమోద్ కుమార్ మున్సిపల్ చైర్మన్పి పి వెంకటేశ్వర్లు పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్ మాజీ కౌన్సిలర్ భాష బోయిన రాజేష్ స్థానిక కౌన్సిలర్ కోళ్ల భవాని గంగాధర్ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ యాదాద్రి జిల్లా సేవాదళ్ జనరల్ జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సప్పిడి శిరీష ఉమారాణి టౌన్ సేవాదళ్ ఇన్చార్జి సోమ రవీందర్ రెడ్డి టౌన్ అధ్యక్షుడు దాకూరి ప్రకాష్ మహిళా అధ్యక్షురాలు కాలియా స్వాతి మైనార్టీ లీడర్ ఎండి కరీం భాయ్ రమేష్ మండల అధ్యక్షుడు ఎలిమినేటికృష్ణారెడ్డి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో,ప్రశాంతమైన వాతావరణం లో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించండి

**- మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు....**

**- డీజేలకు,పెద్ద స్పీకర్లకు అనుమతులు లేవు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి.**



జనసముద్రం న్యూస్(సెప్టెంబర్ 02)
హుజురాబాద్ ప్రతినిధి.

ఈనెల 7న జరగనున్న గణపతి నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతోప్రశాంతమైనవాతావరణంతోజరుపుకోవాలని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి అన్నారు.

సోమవారం డివిజన్ స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో హుజరాబాద్ లోని సిటీ సెంట్రల్ హాల్ లో జరిగిన గణపతి నవరాత్రోత్సవ అవగాహన సదస్సు కార్యక్రమంలోఆయనముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హుజురాబాద్ డివిజన్ మొత్తం గతంలో కంటే ఈ ఏడాది 50కి పైగా అధికంగా వినాయక ప్రతిమలతో పూజలు నిర్వహించే అవకాశం ఉందని మొత్తంగా 950 నుంచి 1000 మధ్యలో ఉంటాయన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు మండపాల వద్ద చాలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అలాగే మండపాల వద్ద ఏర్పాటు చేసే లైట్లకు సంబంధించి విద్యుత్ తీగలు సరిగా ఉండేలా చూసుకోవాలని, వర్షాకాలం కావడంతో ముఖ్యంగా విద్యుత్ విషయంలో సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సలహాలు తీసుకుంటూజాగ్రత్తగావిద్యుత్సరఫరాచూసుకోవాలన్నారు .ప్రతి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు రాత్రి సమయంలో ఇద్దరు ముగ్గురు నిర్వాహకులు ఉండాలని అన్నారు.ఎవరు లేనట్లయితే అర్ధరాత్రి వేళ ఏమైనా జంతువులు వచ్చి లడ్డూను,సామాగ్రిని పాడు చేసే అవకాశం ఉంటుందన్నారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మరాదని,ఏదైనా సమస్య ఉన్న లేక సమాచారం కావాలన్నా వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాట్సాప్ లో గ్రూపు ఏర్పాటు చేయనున్నామని,అందులో నిర్వాహకులతో పాటు అన్ని విభాగాల అధికారులు ఉంటారని ఏ సమస్య ఉన్న అందులో సమాచారం ఇస్తే వెంటనే అధికారులు స్పందించి ఆ సమస్యను పరిష్కరిస్తారని అన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద ఉండే యువకులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జనం సందర్భంగా పోలీసు అధికారుల సూచనల మేరకు నిమజ్జనం చేయాలని,డీజే లకు పెద్ద స్పీకర్లకు ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని గుర్తుంచుకోవాలన్నారు.డీజే లు పెడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు,డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ చందులాల్, ఎమ్మార్వోలుకనకయ్య,రమేష్బాబు,రాణి,లక్ష్మణ్,మున్సిపల కమిషనర్లు సమ్మయ్య,ఆయాజ్,ఎలక్ట్రిసిటీ ఏ.డి శ్రీనివాస్ ఏ.ఈలు శ్రీనివాస్ గౌడ్,వీరాచారి,హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్,రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్,జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి,రూరల్ సీఐ కిషోర్, ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ,ఆరోగ్యం,రవి తోపాటు వివిధ విభాగాల అధికారులతో పాటు గణేష్ మంటపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా ముళ్ళ పాదలు





**- భీమారం-ఆవుడం ప్రధాన రహదారిని ఆక్రమిస్తున్న ముళ్ళ పొదలు**

**- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు**

**- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

జనసముద్రం న్యూస్, భీమారం: భీమారం ఆవడం ప్రధాన రహదారి పై భీమారం కొత్తగూడెం దగ్గర్లోని వాగు బ్రిడ్జిపై మొక్కలు ఏపుగా పెరిగి రోడ్డును ఆక్రమిస్తున్నాయి గతంలో సింగిల్ రోడ్డు గా ఉన్న భీమారం ఆవుడం రోడ్డును ప్రభుత్వం రద్దీదృష్ట రెండు వర్షాలు రోడ్డుగా అభివృద్ధి చేసింది సుమారు ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు ఆ రోడ్డు పై ప్రయాణిస్తున్నాయి ఎదురు ఎదురుగా వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ముళ్ళ పొదలు తొలగించాలని ప్రజలు కోరుచున్నారు

# కాలబైరవ స్వామికి ప్రత్యేక పూజలు ..

**కాలబైరవ దేవాలయంలోఅన్నదానం నిర్వహించిన మాదంశెట్టి చంద్రశేఖర్**



జనసముద్రం జిల్లా ప్రతినిధి:–

భువనగిరి పట్టణంలోని స్థానిక శివానగర్లో భగవంతుడు శ్రీ కాలబైరవ స్వామికి సోమవారం రోజు అమావాస్య సందర్భంగా భక్తిశ్రద్ధలతో అభిషేక కార్యక్రమాలు ప్రత్యేక పూజాలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యాపారవేత్త మాదంశెట్టి చంద్రశేఖర్ మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలబైరవ దేవాలయంలో అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం చేస్తుంటానని తెలిపారు ఇట్టి పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు దాకూరి ప్రకాష్ శివ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు...


**కాలి నడకన మంత్రితో గుట్టపైకి ఎక్కి పూజలు చేసిన ప్రణవ్ బాబు..**



జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 02)
హుజురాబాద్ ప్రతినిధి.

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి నక్షత్ర మాలధారణ విరుముడి కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ పాల్గొన్నారు.అనంతరం ఆలయంలో ప్రణవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొండపై కొలువై ఉన్న శివలింగాన్ని మెట్లమార్గం ద్వారా మంత్రితో కాలినడకన వెళ్లి దర్శించుకున్నారు.హుజురాబాద్ ప్రజలు సుభిక్షంగా,పాడి పంటలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.


# రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య



జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 2)
హుజురాబాద్ ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కొడారి శ్రీకాంత్ (25) అనే యువకుడు సోమవారం ఉదయం 10 గంటల సమయంలో జమ్మికుంట రైల్వే స్టేషన్ పరిధిలోని బిజిగిరి షరీఫ్ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.దీంతో మొగుళ్లపల్లి మండలంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. కొడారి శ్రీకాంత్ చీమకు కూడా హాని తలపెట్టడని గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# స్పెషల్ ఆఫీసర్ల పర్యటన



జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 2, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామంలోని ఎస్సీ ఎస్టీల కాలనీలలో డ్రైనేజీ నిర్మాణం లేక వర్షాలకు కాలనీలోని ఇళ్లల్లోకి నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారనిగ్రామ యువకుడు కృష్ణదేవరాయల ద్వారా తెలుసుకొన్న మండల స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవో శ్రీనివాస్,డిప్యూటీ ఎమ్మార్వో ప్రసాద్, ఆర్ఐ అంజన్ కుమార్ లు బోయపల్లి గ్రామాన్ని సందర్శించి డ్రైనేజీ సమస్యను గుర్తించి ఆ సమస్యను త్వరగతిన పరిష్కరించేందుకు నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అధికారులకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కృష్ణదేవరాయలు తెలిపారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు



జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 2, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం లోని రేచిని రైల్వేస్టేషన్ రోడ్ తాండూర్ కే జి బి వి ప్రక్కన సేవాజ్యోతి కాలనీ లో గల శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాజ్యోతి శరణాలయం లో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమురం భీం జిల్లా రెబ్బెన వాస్తవ్యులు పూలకాండ దుర్గా రావ్ వరలక్ష్మీ దంపతులు హీరో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శరణాలయం లో భోజనం ఏర్పాటు చేసి అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పవణ్ కళ్యాణ్ ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి గా మరెన్నో సేవలు చేయాలని, ఇలామరెన్నోపుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని భగవంతుని ఆశీర్వాదము నిరంతరం ఉండాలని కోరుతున్నామన్నారు.

స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం మాట్లాడుతూ జనం గుండెల్లో జనసేన పార్టీ అధినేత పవణ్ కళ్యాణ్ హీరో అభిమానులుకూడా నిరంతరం సేవలు చేయాలని, తన ఆశయాలు ఆలోచనలు వెయ్యేళ్ళ వరకు ఉండాలని, వందేళ్లు సమాజసేవలో ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. అభాగ్యులను ఆదరించాలని నిర్భాగ్యులకు నీడ కల్పించాలని సేవే లక్ష్యంగా ముందుకు వెలుతున్న సేవాజ్యోతి శరణాలయంకు ఎవరైనా సహాయం చేయాలనుకుంటే గూగుల్ ఫే, ఫోన్ ఫే నెం:9666152321కు పంపగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం నిర్వాహకులు స్వప్న సగర, కృష్ణ, సరిత , పల్లె రాజేశ్వరరావు , దుర్గా రావ్, వరలక్ష్మీ,లక్ష్మీ మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట.

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట జనసేన పార్టీ నియోజకవర్గఅసెంబ్లీఇన్చార్జిడేగలరామచంద్రరావు, జనసేన నాయకురాలు ముయ్యబోయిన ఉమాదేవి ఆధ్వర్యంలోసోమవారం,అశ్వారావుపేటమండలం లో మారు మూల నివసిస్తున్న పెదమిద్ది గ్రామంలో సుమారుఇరవైఐదుకుటుంబాలకుఅర్ధికసాహయం గా నిత్యవసర వస్తువులు,సరుకులు, దుపట్లు పంపిణీ చేయడం జరిగింది,అనంతరం అక్కడే చిన్నపిల్లల తో కేక్ కట్టింగ్ చేసి, చాక్లెట్ లు, బిస్కట్లు పంచడం జరిగింది. అదేవిధంగా అశ్వారావుపేట పట్టణంలోని అమ్మ సేవా సదన్ (వృద్ధాశ్రమం)లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల ప్రెసిడెంట్ ఇస్లావత్ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లం రామకృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ గుమ్మల్ల పోసి ,టౌన్ ప్రెసిడెంట్ దామేర బాబీ,క్రాంతి కుమార్,సాయి,వంశి, మున్నూరు కాపు సంఘం నాయకుడు తాడేపల్లి రవి, తరిగొప్పల సూర్యనారాయణ, కొల్లు రమేష్, కెల్లా సురేష్ కుమార్, మద్దాల నాగేశ్వరరావు, సత్య దుర్గా స్వీట్స్ బాలు, గాడిచర్ల సాయి, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పాతిని రద్దు చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా







జనసముద్రం జిల్లా ప్రతినిధి:–మోటకొండూరు మండల కేంద్రంలో సికిందర్ నగర్ లో అక్రమ పౌతుని రద్దు చేజ్యాలని, అవినీతి అధికారులను శిక్షించాలని, ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాల భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం యాదాద్రి కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు .

ఈ సందర్భంగా పెద్దకోట్ల చిన్నయ్య, కొంతం మోహన్ రెడ్డి మాట్లాడుతూ సికిందర్ నగర్ లోని భూమి సర్వే నెంబర్ 533 బి లో షేక్ ఖాసిం భర్త గఫర్ పేరు మీద గల భూమిని తప్పుడు మరణ ధ్రువపత్రంతో స్థానికేతరులు చేసిన తప్పుడు పంచనామాను, 4 ఎకరాల భూమి తప్పుడు పౌతిని రద్దు చేయాలని కోరారు. మండల్ అధికారులచే గాక పై అధికారులచే తప్పుడు, పౌతి గ్రామంలో విచారణ చేయాలని కోరారు. మోటకొండూరు రెవెన్యూ పరిధిలోని సికిందర్ నగర్ గ్రామంలో సర్వేనెంబర్ 533 బి 8 ఎకరాలు 28 గంటల భూమిని 1987లో నలుగురు రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసి గ్రామస్థుల ఇళ్ల స్థలాలు పంపిణీ కేటాయించింది అన్నారు. ఈ భూమిని ప్రజల ఇండ్ల నిర్మాణం కమ్యూనిటీ హాల్ ప్రకృతి వనం ఏర్పాటు కోసం ఎమ్మెల్యే చే గ్రామపంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు. తప్పుడు పౌతీపై జిల్లా అధికారులచే విచారణ జరిపించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద కోట్ల చిన్నయ్య, కొంత తం మోహన్ రెడ్డి, పసల చిన్నయ్య, చిన్న బత్తిని బాలస్వామి, పంతులు బాల, పెద్దకోట్ల గోరింట ఆరోగ్యమ్మ పోలిశెట్టి నిర్మల రాజ్యన్ లు పాల్గొన్నారు.

# ఉద్యోగి వా రాజకీయ నాయకుడి వా



జన సముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 2, సింగరేణి పారిశుద్య విభాగంలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుడు ఉద్యోగిగా కాకుండా రాజకీయ నాయకుడిగా ప్రవర్తిస్తున్నాడని మాదారం గ్రామపంచాయతీ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ నాయకులు కుష్టపెల్లి లక్ష్మణ్ గోలేటి సింగరేణి సివిల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మాదారంలో కూడా స్వచ్ఛతలో సింగరేణి పాలుపంచుకుంటుంది. మాదారంలో సింగరేణి సంస్థ నిర్వహించే రోజువారి చెత్త సేకరణలో పని చేసే వ్యక్తి పక్షపాత ధోరణి చూపెడు తున్నాడని మాదారంలోని సింగరేణి క్వార్టర్లలో చాలామంది కార్మికులతో పాటు కార్మికేతరులు కూడా ఉంటున్నారని ఈ విషయాన్ని ఆసరాగా తీసుకుని కాంట్రాక్ట్ సూపర్ వైజర్ గా పని చేసే ఒక వ్యక్తి తన వ్యక్తిగత కక్ష్యలను మనసులో ఉంచుకొని తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల ఇంటి చుట్టూ పరిసరాలను మాత్రమే శుభ్రం చేస్తూ, మిగతా వారి పరిసరాలను శుభ్రం చేయించడం లేదని ఆరోపించారు. చెత్త ఎందుకు తొలగించడం లేదని సంబంధిత సూపర్వైజర్ ను అడిగితే గత ఎలక్షన్లలో నాకు ఓటు వేయలేదు మీరు ఎవరికి ఓటు వేసి గెలిపించారో ఆయనకు వెళ్లి చెప్పండి అని అతను చేపిస్తాడు అని దురుసుగా సమాధానం ఇస్తున్నాడని అన్నారు.మాదారంలో నివసించే చాలామంది సాయంత్రం సమయంలో ముఖ్యంగా ఆడవారు వాకింగ్ చేస్తూ మాదారం చుట్టూ ఉన్న రోడ్డుపై నడుస్తూ ఉంటారు. ఆ రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వల్ల వాటి నుండి తేళ్ళు, పాములు రోడ్లపైకి వస్తున్నాయని, పెరిగిన చెట్లను తొలగించడం లేదని పోచమ్మ దేవాలయం చుట్టూ వున్న పిచ్చి మొక్కలను కూడా తొలగించక పోవడం వల్ల గుడికి వచ్చే భక్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని,గత ఎలక్షన్లలో బిఅర్ఎస్ పార్టీ తరపున వార్డ్ మెంబర్ గా పోటీ చేసి ఓడిపోయిన విషయాన్ని మనసులో ఉంచుకొని మాదారంలో నివసిస్తున్న సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నా కాంట్రాక్టు సూపర్వైజర్ పై చర్యలు తీసుకోని మాదారం పరిశుభ్రతకు కృషి చేయాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# విద్యుత్ సర్కిల్ ఆఫీస్ ఆవరణలోవాలు పోస్టల్ ఆవిష్కరణ

## విద్యుత్ బిసి ఓసి ఐక్యక్ ఐక్యచెర్ల సమితి సెప్టెంబర్ 4చలో విద్యుత్ సౌదా ముట్టడి.జయప్రదం చేయండి..






జనసముద్రం జిల్లా ప్రతినిధి:
విద్యుత్ బీసీ&ఓసి ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్4వ తేదీన విద్యుత్ సౌదా ముట్టడి మహాధర్నా కార్యక్రమం తలపెట్టడం జరిగింది. కావున ఈరోజు సర్కిల్ ఆఫీస్ ఆవరణలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ మరియు సన్నాహక సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ ధర్నా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఓసి మరియు బీసీలకు విద్యుత్ సంస్థలో కల్పించిన పదోన్నతులను తెలంగాణ ప్రభుత్వం ఆదేశం తేదీ24-10-2019 గౌరవ తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తరువు W. P. No 4414 /2016 తేదీ10-12-2018 మరి హైకోర్టు ఉత్తరువు W. P. NO47125/2018 Dt.4-2-2019 ప్రకారం జూన్2, 2014 నుండి నష్టపోయిన బీసీ మరియు ఓసి ఉద్యోగులకు పదోన్నతులను కల్పించాలి.
అదేవిధంగా విద్యుత్ సంస్థలో అన్ని కేడర్లలో నేరుగా నియమింపబడుతున్న ఉద్యోగులను సీనియార్టీ మెరిట్ ఆధారంగా సర్వీస్ రెగ్యులేషన్ 26(a) పార్ట్-11 మరియు తెలంగాణ స్టేట్ సబ్ ఆర్డినేటర్ రూల్స్ 33(b)&36(i) హైకోర్టు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రకటించాలి
విద్యుత్ సంస్థలో పనిచేసిన ఆర్టిజన్ కార్మికులకు ఏపీ రూల్స్ ను వర్తింపజేసి అర్హత ఆధారంగా పదోన్నతులు కల్పించాలిఅని ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్స్ పెట్టడం జరిగింది.
ఈ కార్యక్రమానికి సీనియర్ అకౌంట్ ఆఫీసర్ బాలచంద్రుడు ముఖ్యఅతిథిగా పాల్గొని సందేశం ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి యాదాద్రి జిల్లా బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొబ్బిలి మురళి ఓసి నాయకులు భూపాల్ రెడ్డి బీసీ నాయకులు మరి మహిళా నాయకులు విజయ రెడ్డి, శ్రీదేవి, రవికుమార్ , వెంకటేష్, సిద్ధి లింగం, బి నరసింహ, సబ్ ఇంజనీర్లు మానస, ఉమా, అలాగే సర్కిల్ ఆఫీస్ కి సంబంధించిన ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# జిట్టా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని అన్నారం షరీఫ్ దర్గాలో ప్రార్థనలు

## జిట్టా అభిమానులతో కలిసి ప్రార్థనలు నిర్వహించిన మహమ్మద్ అబ్దుల్ రావుఫ్



యాదాద్రి భువనగిరి జిల్లా
సెప్టెంబర్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన జిట్టా బాలకృష్ణారెడ్డి అభిమాని మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ జిల్లాలోని తొర్రూరు దగ్గరలో ఉన్న అన్నారం షరీఫ్ దర్గాలో 20 మంది జిట్టా అభిమానులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రార్థనలు నిర్వహించి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలకృష్ణారెడ్డి అమ్మ కీ.శే జిట్టా రాధమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశారు.
అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.కానీ ఈరోజు ఆయన సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందడం చాలా బాధాకరమని బాలకృష్ణారెడ్డి అభిమానులుగా ఎంతో భావోద్వేగానికి లోనవుతున్నామని అన్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థన (ఫాతేహా)చేశామని తెలిపారు. అనంతరం భక్తులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిట్ట అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన చిన్న శెట్టి యుగంధర్



జనసముద్రం న్యూస్ దమ్మపేట :
ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, పేదవాడి ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన కార్మికుడు, జనం గుండెల్లో గూడు కట్టుకొని నిత్యం ప్రజా పూజలు అందుకుంటున్న మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగేందర్ కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం దమ్మపేట లోని వైఎస్ విగ్రహానికిపూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్న శెట్టి యుగేందర్ మాట్లాడుతూ జలయజ్ఞంతో రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన కర్షక భగీరథుడని సర్కార్ పాలనలోనే కాదు. స్నేహంలోనూ, సాయంలోనూ వై.ఎస్. రాజశేఖరరెడ్డిది ఓ అరుదైన వ్యక్తిత్వం అని కొనియాడారు. మనుషుల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం ఆయన పేరని, జనహృదయ విజేత వైఎస్ 2009లో అకాల మరణం రాష్ట్రాన్నే కాదు దేశాన్ని కుదిపివేసిందని గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, 108, ఉచిత కరెంటు, ఉచిత బియ్యం లాంటి ఎన్నో సేవా పథకాలను ప్రజల ముందుకు తెచ్చి అపర భగీరథుడుగా ప్రజల గుండెల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సత్యప్రసాద్. కె.వి. చిన్న చిట్టిబాబు. పగడాల రాంబాబు. ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు రొయ్యల కుమార్. చిన్న శెట్టి గోపి. చినబాబు. పేరుమలకృష్ణ. ఎన్ ఎస్ యు ఐ నియోజవర్గ అధ్యక్షులు నాగభూషణ్. కొయ్యల ప్రసాద్. అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకిర్యాల కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దివంగత వైఎస్ఆర్ కు ఘన నివాళులు



యాదాద్రి భువనగిరి జిల్లా
సెప్టెంబర్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరే నరసింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేదల పెన్నిధి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ ప్రధాత ఫీజు రియంబర్స్మెంట్ తో ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా,ఇంజనీర్లుగా పోలీసులుగా తీర్చిన మహానుభావుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆ మహనీయునికి ఇవే మా హార్దిక నివాళి వైయస్సార్ అమర్ హై డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జోహార్ వైయస్సార్ అంటూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గండు వసంత బసవయ్య,చెరుకు బాలరాజు గౌడ్,చెరుకు కుమార్గౌడ్,వట్టిపల్లికుమార్,పాలభాస్కర్గాయపాక,నాశబోయిన శ్రావణ్,నీలకంటి ఆంజనేయులు,ముద్దగొని మల్లేష్ గౌడ్,ఆకుల సత్యనారాయణ,నాశబోయిన ప్రసాద్,చాడ వీరేష్,ఎండిరఫిక్,ఉప్పలవెంకటేష్,పెద్దరాములమల్లేష్, కుంభం శివశంకర్,జవాజి ప్రసాద్,ఆరే విక్రం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించి వెంటనే అందజేయాలి


## అఖిలపక్షం,డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా






యాదాద్రి భువనగిరి జిల్లా
సెప్టెంబర్.02, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు అఖిలపక్షం మరియు డబుల్ బెడ్ రూం లబ్దిదారుల పరిరక్షణ సమితి భువనగిరి ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక వసతులు కల్పించి తక్షణమే లబ్దిదారులకు వెంటనే ఇండ్లను అందజేయాలని ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లబ్ధిదారుల సొంతింటి కల కలగానే ఉందనిఅన్నారు.ప్రభుత్వంతక్షణమేస్పందించిన మస్యనుపరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు ఆబోతులకిరణ్కుమార్,ఎనబోయినఆంజనేయులు, రత్నపురంబలరాం,మాయకృష్ణ,ఏషాల అశోక్,బట్టు రామచంద్రయ్య మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోలబ్ధిదారులుఅధికసంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో వైఎస్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి







జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ సెప్టెంబర్ 2:
పేదల పెన్నిధి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ ప్రధాత ఫీజు రియంబర్స్మెంట్ తో ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా,ఇంజనీర్లుగా పోలీసులుగా తీర్చిన మహానుభావుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆ మహనీయునికి ఇవే మా హార్దిక నివాళి వైయస్సార్ అమర్ హై డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జోహార్ వైయస్సార్ అంటూ నివాళులు అర్పించారు.కార్యక్రమం లో అంబేద్కర్ కమిటీ చైర్మన్ కలిక్ హుస్సేన్, లారీ అసోషియన్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ హలీమ్, అపోలో టైర్స్ డీలర్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఉప్పు శ్రీనివాస్ పటేల్ పాల్గొన్నారు..

# వర్షానికి అత్తలం కుతులమైన మహబూబాబాద్ జిల్లాలో

## పర్యటించిన మంత్రివర్యులు సీతక్క ,ఎమ్మెల్యే మురళి నాయక్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2
జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్నటువంటి భారీ వర్షాల కారణంగా పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఆస్తి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులు సిబ్బందిని చేసి సహాయక చర్యల్లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో భారీగా కురుస్తున్నటువంటి వర్షాల కారణంగా కంబాల చెరువు నిండి పొంగిపొరడంతో బంధం కట్ట నుండి వరద నీరు భారీగా రోడ్లమీద చేరడంతో అక్కడున్నటువంటి ఇల్లు అపార్ట్మెంట్ పూర్తిగా నీటిమట్టం అవడం జరిగింది. రోడ్డు పూర్తిస్థాయిలో కొట్టుకుపోవడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలగడంతో వెంటనే సిబ్బందితో మాట్లాడి తక్షణ సహాయక చర్యలు నిర్వహించి ప్రయాణికులు తిరిగే విధంగా సదుపాయాలని ఎమ్మెల్యే కల్పించారు.సీతక్క మరియు ఎమ్మెల్యే మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు యువత ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని, వీలైనంతవరకు నిత్యవసర సరుకులు గాని దుస్తులు గాని దుప్పట్లు గాని వారికి అందించే కార్యక్రమాలు చేపట్టాలనీ పిలుపునిచ్చారు,అనంతరం స్వర్గీయ, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి , ఎమ్మెల్యే మురళి నాయక్ మంత్రివర్యులు సీతక్క ఉమా మురళి నాయక్ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు, దనసరి సీతక్క మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్

# ఎస్సీ సబ్ ప్లాన్ పనులకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయండి

## ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి ఆదేశం



జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 2) హుజురాబాద్ ప్రతినిధి.
ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీల్లోరోడ్లు,డ్రైనేజీపనులుచేపట్టేం దుకు వీలుగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు.
సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన పది కోట్ల రూపా యలతో ఎస్సీ కాలనీల్లో పనులు పట్టాలని,ఇందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక రూపొందిం చిందన్నారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వందశాతం పూర్తి స్థాయిలో వెచ్చించి పనులు పూర్తి చేయాలని,తద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడా నికి వీలుగా చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన అధికారు లను కోరారు.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజినీర్లు రవి ప్రసాద్, మంజుభార్గవి,ఏఈలు సురేందర్ రెడ్డి (తిమ్మాపూర్), వెంకన్న(మానకొండూర్),మల్లేశం (శంకరపట్నం),స్నేహజ్యోతి (గన్నేరువరం), సమ్మయ్య ( బెజ్జంకి),అజహర్(ఇల్లంతకుంట) తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండపాల సమావేశం



**-మండపాల అధ్యక్షులు హాజరు కావాలని కోరిన ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం**

**-ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్**


యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని ఎస్ ఎల్ ఎం ఎస్ ఫంక్షన్ హాల్ లో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం రోజున జరిగే భువనగిరి గణేష్ మండపాల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టివెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ మాయ దశరథ హాజరవుతున్నట్లు గణేష్ మండపాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కార్యదర్శులు గణేష్ కమిటీ మాజీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కోశాధికారులు లీగల్ అడ్వైజర్ అవుతున్నారని ఈ సమావేశాన్ని పెద్ద సంఖ్యను హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయత్ సెక్రటరీ గారికి ఘన సన్మానం చేయడం జరిగింది.



కొడంగల్ మండల్ సెప్టెంబర్ 02 జనసముద్రం న్యూస్ .ఐబి గెస్ట్ హౌస్ లో కొడంగల్ నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కే కొండన్న పంచాయత్ సెక్రటరీ గారికి ఘన సన్మానం చేయడం జరిగింది గౌరవ అసెంబ్లీ సభాపతి గడ్డం ప్రసాద్ గారి మరియు జిల్లా కలెక్టర్ గార్ల చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా అవార్డు కు ఎన్నుకోబడినందుకు ఈరోజు అంబేద్కర్ వాదుల సమక్షంలో ఘన సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాలూకా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు యు రమేష్ బాబు మాజీ సర్పంచ్ జీ రమేష్ బాబు ఉపాధ్యాయులు పి వెంకటప్ప సార్ గారు కొడంగల్ పట్టణ అంబెడ్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జి జగన్మోహన్ మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు మరెన్నో రావాలని తన వృత్తికి న్యాయం చేస్తూ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న మీకు మరెన్నో అవార్డులు రావాలని మీకు మీ కుటుంబ సభ్యులకు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పంచాయతి సెక్రటరీ రాజశేఖర్ ఉదయ్ కుమార్ ప్యాలమదిమాజీ సర్పంచ్ పైముద్దీన్ భీమన్న శేఖర్ తదితరులు పాల్గొని గణ సన్మానం చేయడం జరిగింది.

# వరద బాధితులకు మహా-బాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఆర్థిక సహాయం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2
మరియు వారితో పాటు మహ-బాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్ మరియు మహా-బాద్ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదల్ల యాదవ్ రెడ్డి అదేవిధంగా సీనియర్ నాయకులు సత్యాపాల్ రెడ్డి మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ రావిరాలా గ్రామ అధ్యక్షులు బండపెల్లి కృష్ణా మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖాలీల్ పాల్గొన్నారు.ఈరోజు 120 బ్లాంకెట్స్ , 4క్వింటాలా బియ్యం భాదిత కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది దీనికి సహకరించిన దాతలు ఘనపురపు సుభాషిని గారు 60 చెదర్లు,బాంబే క్లాత్ స్టోర్ రమేష్ గారు 12 చెద్దర్లు బాలాజీ క్లాత్ స్టోర్ శ్రీ పాల్ గారు 15 బ్లాంకెట్స్, అదేవిధంగా బ్రిడ్జి గోపాల్. క్వింటా రైసు తల్లాడ అంబరీష క్వింటా క్వింటాల రైసు ఎదల యాదవ రెడ్డి క్వింటా రైసు, గొల్లపల్లి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నెల్లికుదురు మండల అధ్యక్షులు క్వింటా రైస్, సందీప్ క్లోత్ స్టోర్ 12 బ్లాంకెట్స్, ఇమ్మడి విజయ్ కుమార్ 10 బ్లాంకెట్స్, లక్ష్మారెడ్డి, రాజేష్ గారు సహాయం చేసి ద్రాదుత్వాని చాటుకున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం.03 సెప్టెంబర్,2024

# వోప కార్యవర్గ సమావేశం



చొప్పదండి(జనసముద్రం న్యూస్): పట్టణ కేంద్రంలోని వీణదరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అత్యవసర వోప కార్యవర్గ సమావేశంను నిర్వహించారు.

ఈ సమావేశానికి చొప్పదండి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి శ్రీనివాస్ కు అనారోగ్య కారణాల వల్ల వారి అభ్యర్థన మేరకు చిలుకునూరి మహేష్ ను తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి శ్రీనివాస్ ను ఉపాధ్యక్షులుగా నియమించటం జరిగింది. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ విద్యార్థులు పదవ తరగతి ఇంటర్ చదువుకుంటున్న వాళ్లకు ప్రతిభ పురస్కారాలు ఇచ్చే నిర్ణయంపై సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది అని అధ్యక్షులు లక్ష్మణచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపా చొప్పదండి నియోజకవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణలోపం వల్ల రైతులను నిలువుదోపిడి చేస్తున్న ఫర్టిలైజర్ షాప్ యజమానులు

- తక్షణమే ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్
- అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్



జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ సెప్టెంబర్ 2: హుజురాబాద్ నియెజకవర్గ పరిధిలో ఉన్న ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపించిందని ఖరీఫ్ సీజన్ దాదాపు పుర్తవుతున్న వ్యవసాయ శాఖ అధికారులు షాపులపై కన్నెత్తి చూడకపోవడం ఒకింత అనుమానాలకు తావిస్తోందని ఫర్టిలైజర్ షాపు యజమానులు ఇష్టరితిలో అడ్డగోలు ధరలకు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారని అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్ ఆవేదన వ్యక్తంచేశారు.

అదేవిధంగా రైతుల అమాయకత్వాన్ని అసరగా చేసుకుని ధర ఉన్నదానికంటే ఎక్కువ ధర డిమాండ్ చేస్తు రైతులను దోపిడీకి గురిచేస్తున్నరని రైతులు కొనుగోలు చేసిన సరుకులకు సరియైన బిల్లులను ఇవ్వకుండా తేల్లపేపర్ మీద వ్రాసిఇస్తున్నరని ఇలా చేయడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అదేవిధంగా ప్రభుత్వ అధాయంకు ఎకనామం పెడుతున్నారని అయన అన్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాలను తనిఖీ చేసి నాసిరకం మందులు అమ్ముతున్న షాపులను మరియు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న షాపులుపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంబంధిత వ్యవసాయ శాఖకార్యలయలనుముట్టడిస్తామనిఅయనహెచ్చరించారు.

# బొర్ర రమేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మీదితండా మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటేష్



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.02, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ బొర్ర రమేష్ జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మీదితండా గ్రామ తాజా మాజీ సర్పంచ్ ధరావత్ జయమ్మ వెంకటేష్.ఈ కార్యక్రమంలో నెమరగోముల మాజీ ఎంపీటీసీ దిరావత్ అనిత వెంకటేష్,కంచల మైసమ్మ దేవస్థాన కమిటీ చైర్మన్ దిరావత్ హరిచంద్ నాయక్,మీదితండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ కోశాధికారి దిరావత్ పరమేష్ నాయక్,బొర్ర గండయ్య, ఎరుకల సుదర్శన్ గౌడ్,సంకూరి గణేష్,కోట్ల పెంటేష్,తిప్పరబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను రిజర్వేషన్స్ కై చైతన్య పరచడమే నా ధ్యేయం

-బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు హనుమండ్ల శంకర్.
- కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు బీ సీ లను మోసం చేస్తున్నాయి.




జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:సెప్టెంబర్ 02: బీసీ రిజర్వేషన్ల కులగణన కోసం బీసీ లను చైతన్యపరచడమే తన జీవిత ధ్యేయమని ఆ సంఘం రాష్ట్ర నాయకులు హనుమండ్ల శంకర్ అన్నారు. బీసీ లలో చైతన్యానికి సోమవారం స్థానిక పాత బస్టాండ్ లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద హనుమాండ్ల శంకర్ శాంతియుత రిలే నిరాహార దీక్ష చేపట్టారు. బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గా బీసీ రిజర్వేషన్స్ కై శాంతి యుత నిరాహారదీక్ష చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ..... జనాభా లో 60 శాతం బీసీ లు వున్నప్పటికీ రిజర్వేషన్ ప్రకారం 42% శాతం బీసీలకు కచ్చితంగా రిజర్వేషన్ ప్రకటించాలని డిమాండు చేశారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు బీసీ లను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. చట్ట సభల్లో బీసీ లకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీ సీ ల న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని, బీసీ లలో చైతన్యం కోసమే తాను పోరాటాలు చేస్తున్నానని మీడియా ముందు వెల్లడించారు.అనంతరం స్థానిక పోలీసులు నిమ్మరసంఇచ్చిదీక్షనువిరమింపచేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నదగడలో ఫీవర్ సర్వే



జనసముద్రం చిన్నంబావి /సెప్టెంబర్ 2 చిన్నంబావి మండలం చిన్నదగడ గ్రామంలో మండల ప్రభుత్వ వైద్యాఅధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జ్వర,లార్వా సర్వే నిర్వహించారు.డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు అధికంగా వృద్ధి పృద్ధి చెంది, మలేరియా, డెంగ్యూ, మెదడు వ్యాపు, చికెన్ గున్యా వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలువ్యక్తిగతపరిశుభ్రత పాటిస్తూ,తమపరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు రాకుండా జాగ్రత్త పడి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని డాక్టర్ రాజశేఖర్తెలియపరిచారు.

# అధికారులు అంకితభావంతో సేవా దృక్పథంతో ప్రజలకు సేవలందించాలి







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2

జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో ప్రాణ,ఆస్తి పశు,నష్టం భారీగా తగ్గింది, ఉద్యోగుల సేవలు మరువలేనివి, మరింత ఉత్సాహంతో సిబ్బంది పనిచేయాలి, భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో విస్తృతంగా పర్యటించిన, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫర, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ధనసరి అనసూయ సీతక్క భారీ వర్షాల కారణంగా జిల్లాలో పరిస్థితులను సమీక్షించడం కోసం లిఆదివారం రాత్రి జిల్లా కేంద్రానికి హుటాహుటిన చేరుకున్న మంత్రి సీతక్క కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్సింగ్,అదనపుకలెక్టర్లు,సంబంధితఅధికారుల తో కలిసి సుదీర్ఘమైన సమావేశం నిర్వహించి అధికారులకు నష్ట నివారణ చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు, సలహాలు జారీ చేశారు,

ఆదివారం రాత్రి నుండి ఈరోజు సెప్టెంబర్ 2,సాయంత్రం,వరకుజిల్లాలోనీపురుషోత్తమ గూడెం, సీతారాం తండా, తాళ్లపూసపల్లి, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, రావిరాల, ప్రాంతాలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎంపీ బలరాంనాయక్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులతో కలిసి, క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులకు మనోధైర్యాన్ని అందించారు,

జిల్లాలో సామాన్య ప్రజలకు, రైతులకు వర్షాల ప్రభావం వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లాయంత్రాంగంచర్యలుతీసుకోవాలనిఆదేశించారు. చెరువులు, కుంటలు,వాగులు, ప్రమాద స్థాయిలో ఉండడంవల్ల ప్రజలు అటువైపు వెళ్ళకుండా పోలీస్ సిబ్బందిచూడాలని సూచించారు.సామాన్య ప్రజలకు నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం ప్రమాద సంఘటన, నెల్లికుదురు మండలం రావిలాల సంఘటనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రాణనష్టం,ఆస్తినష్టం, జరుగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సామాజిక మాధ్యమాల ద్వారా అధికారులను అలర్ట్ చేయాలన్నారు. నిరంతరాయంగా, పగలు రాత్రి ప్రజలకుసమాచారంచేరవేసేలాచర్యలుతీసుకోవాలని అన్నారు.

జిల్లా లెవల్, మండల లెవల్ కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

ఈ సందర్భంగా మండల తహశీల్దార్, ఎంపి డిఓ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతీ మండల కేంద్రాల, గ్రామాలలో విద్యుత్, రవాణా, రోడ్లు,ఆస్తి,ప్రాణ నష్టం, పశు నష్టం, పరిస్థితుల పై అధికారులు అలర్ట్ గా ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

జిల్లా స్థాయిలో 5 మెన్ కమిటీ వేసి విపత్తు జరిగినపుడు తీసుకోవాల్సిన చర్యలకై కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. డ్రికింగ్వాటర్,పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, సీజనల్వ్యాధులుప్రబలకుండాచూడాలన్నారు.

దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి, అందరూ అలర్ట్ గా ఉండి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.


రాత్రి జిల్లా కేంద్రంలోనే బస చేసి సోమవారం రోజు భారీవర్షాలకారణంగాదెబ్బతిన్నపురుషోత్తమాయగూడెం,సీతారాంతండాగ్రామాలలోనిరోడ్లను,పునరావాస కేంద్రాలకు తరలించాలని అదేవిధంగా ప్రజలెవారు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని కోరారు.

మహబూబాబాద్ పట్టణంలోని బంధం చెరువు, తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, తో కలిసి పరిశీలించి దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని, జనజీవనస్తంబించకుండాప్రత్యామ్నాయ దారులలో ప్రజలకు ఇబ్బందులు కలుగాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్, సంతోష్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి బాధితులు వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, పోలేపాక నాగరాజు, భూక్య అనూష, తదితరులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు నెల్లికుదురు మండలం,రావిరాలగ్రామంలోవరదప్రభావిత, బాధితులనుపరామర్శించి,గ్రామంలోని ప్రాంతాలను, పరిశీలించి, వారికి మనోధైర్యమిచ్చారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగంసిద్ధంగాఉందనిఎవరుఅధైర్యపడవలసిన అవసరం లేదని, వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# తుఫాన్ వర్ష బీభత్సం వరదలతో భయాందోళనలతో హడలి పోతున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు.

## అవేమీ పట్టనట్లు ప్రైవేట్ సంబరాలకు రామ రథంతోహాజరవుతున్న భద్రాచలం రామాలయ సిబ్బంది.






జనసముద్రం సెప్టెంబర్ 2 బ్యూరో చీఫ్ : గత రెండు రోజులుగా తుఫాన్, వర్ష బీభత్సం, వరదలతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు భయాందోళనలు చెందుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారు.

అమాంతం వచ్చి పడ్డ ఈ ప్రకృతి వైపరీత్యాలనుండి కాపాడమని ప్రజలు దేవుని ప్రార్థిస్తున్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వరద బాధితులకుసహాయంఅందించేందుకుతలమునకల వుతున్నాయి.

సుమారు 70 సంవత్సరాలకు పైగా ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు వరద ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూ బాధితులకుతానున్నాననిధైర్యంచెబుతూ బాధితులకు కావలసిన అత్యవసర సహాయాలను మంచినీరు, పాలు పెరుగు కొవ్వొత్తులు మొదలగు నిత్యావసర సరుకులు అందిస్తూ బాధితులకు పులిహోర, భోజనం మొదలగునవి కూడా అందిస్తూ బాధితుల మరియు ప్రజల మెప్పు పొందుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా తెలంగాణలో పరిస్థితులు కూడా ఇందుకు భిన్నంగా లేవు. ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా వర్ష బీభత్సం, వరదల వల్ల ప్రాణ నష్టం కూడా జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఇతర ప్రజాప్రతినిధులు వరద బాధితులను ప్రభుత్వ పరంగాఆదుకోవడానికి ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూ బాధితులను ఓదారుస్తూ ప్రభుత్వ సహాయం అందించేందుకుతమ వంతు కృషి చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సోమవారం ముంపు ప్రాంతాలలో పర్యటించి బాధితుల అవసరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తామని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

తుఫాన్ వర్ష బీభత్సం వరదలు మొదలగు ప్రకృతి వైపరీత్యాలతో ప్రజలు ఇబ్బందులు పడుతు, కష్టమో రామచంద్ర అని ప్రజలు దుఃఖిస్తున్న ఈ విపత్కర సమయంలో ప్రజలు కష్టాలనుండి సత్వరం బయటపడాలని రామాలయంలో ప్రత్యేక పూజలు జరిపించాల్సిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం సిబ్బంది రామరథంతో సహా ఒక పర్సనల్ కార్యక్రమం (గృహప్రవేశం) లో పాల్గొని ఆ ప్రదేశంలోనే శ్రీవారి కళ్యాణం నిర్వహించడంతో ప్రజలు, శ్రీరామ భక్తులు ఆవేదన చెందుతున్నారు.

తుఫాన్ కారణంగా ఏర్పడ్డ వర్ష బీభత్సం, వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సెప్టెంబర్ ఒకటవ తేదీన జరిగిన ఒకప్రైవేట్ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది.ఇల్లు తగలబడి ఏడుస్తుంటే పక్కింటి వారు సంబరాలు జరుపుకున్నట్లుగా ఉన్న దేవాలయ సంఘటనపై తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# రోగుల (పేదల) పాలిట దేవుడు 'డా. జమాలాఖాన్'

- పొరుగు రాష్ట్రాల నుంచి సైతం వస్తున్న రోగులు
- దీర్ఘకాలిక వ్యాధులను నయం చేస్తున్న వైనం
- సేవే పరమావధిగా వైద్య సేవలు

"తనకువచ్చిన విద్యతో లక్షల రూపాయలు సంపాదించేఅవకాశం ఉన్నా... సేవే పరమావధిగా ముందుకు సాగుతున్నారు... డబ్బుకన్నా ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని నిజం చేస్తూ... తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం ఆరాటపడుతుంటారు. పేద, ధనిక తేడా లేకుండా అందరికీ వైద్యమందిస్తూ వారి మన్ననలు పొందుతున్నారు. ఆయన సేవలు గ్రామాలు దాటి, పట్టణాలకు, రాష్ట్రాల వరకు విస్తరించాయి. పొరుగు రాష్ట్రాల నుంచి సైతం వచ్చి ఆయన వద్ద వైద్యం పొందుతున్నారంటే అతిశయోక్తి కాదు. ప్రజలు, రోగుల ఆధరాభిమానాలు పొందిన, పొందుతున్న ఆయుర్వేద వైద్యులు డా. జమాల్ ఖాన్ గురించి ప్రత్యేక కథనం".



జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 2 (భద్రాచలం) : వైద్యం అనేది డబ్బు కోసం చేసేది కాదు... శత్రువుకి అయినా సరే ప్రాణం మీదకి వస్తే... వైద్యం చెయ్యాలి. అదే వైద్యుడి ధర్మం. ప్రాణం పొసే వాడు దేవుడైతే... ప్రాణం నిలబెట్టే వాడే వైద్యుడు. సరిగ్గా ఈ కోవకే చెందిన వ్యక్తి డా. జమాల్కాన్, ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాలతో పాటు ఆంధ్రాలోని చింతూరు, విఆర్పురం, కూనవరం, ఎటపాక మండలాల్లో జమాల్ఖాన్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. భద్రాచలం ఏజన్సీ ప్రాంతంతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ ఘడ్ తదితర ప్రాంతాల నుండి సైతం జమాలాఖాన్ వద్దకు వైద్యం కోసం వస్తుంటారు. ఆధునిక వైద్యానికి లొంగని కొన్ని రకాలైన దీర్ఘకాలిక వ్యాధుల్ని, మొండి వ్యాధుల్ని సైతం నయం చేయవచ్చని ఆయుర్వేద వైద్యులు 'డా. జమాలాఖాన్' చెబుతారు.

పేద ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులు వస్తే ముందుగా గుర్తొచ్చే పేరు 'డా. జమాలాఖాన్' తనకు తెలిసిన, వచ్చిన ఆయుర్వేద వైద్యం ద్వారా అధికంగా డబ్బు సంపాదించే అవకాశం ఉన్నా... తాను మాత్రం సేవే పరమావధిగా ముందుకు సాగుతున్నారు. అనారోగ్యం సోకిందని వస్తే డబ్బులతో సంబంధం లేకుండా వారికి నయం అయ్యేందుకు మందులిచ్చి పంపిస్తుంటారు. పేద, ధనిక తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సగం వ్యాధిని తన పలకరింపుతోనే తగ్గిస్తారని పలువురు అభిప్రాయ పడటం గమనార్హం. అలాగే గోదావరి వరదలు సంభవించిన సమయంలో రహదారులు కూడా సక్రమంగా లేని, వాహనాలు వెళ్ళలేని ప్రాంతాలకు తన బృందంతో కలిసి పడవలపై నిత్యావసర సరుకులు తీసుకెళ్ళి అందజేసిన ఘనత డా. జమాల్ఖాన్కు ఉంది. ముమ్ముందు కూడా అన్ని వర్గాల ప్రజలకు డా. జమాల్ఖాన్ ఆయుర్వేద వైద్య సేవలను అందే విధంగా కృషి చేయాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## అకాల వర్షాలకు కులుతున్న (ఇల్లు) ఇంటి గోడలు



జనసముద్రం సెప్టెంబర్ 02 వీపనగండ్ల మండలం పుల్గర్'చర్ల గ్రామంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు గ్రామంలో వడ్డే ఎల్లస్వామి ఇల్లు భారీ వర్షాల వల్ల కూలిపోయింది. ఎట్టు తోచని పరిస్థితిలో ఇల్లు కాలిచేసి దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నాడు బాధితుడు, పుల్గర్'చర్ల గ్రామంలోనే కాదు వీపనగండ్ల మండల పరిధిలోని అకాల వర్షాలకు కూలిపోయిన ప్రతి యొక్క బాధితుడిని కూడా ప్రభుత్వం ఆదుకోవాలి అన్నారు. రెవిన్యూ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరిలు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి మరియు అధికారులను న్యాయం చేయాలి వడ్డే ఎల్లాస్వామి అన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా.. వై ఎ స్ రాజశేఖర్ రెడ్డి గారి వర్తంతిని జరుపుకున్న చౌడపూర్ మండల నాయకులు



(జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2)చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు పలువురు నాయకులు ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు ఆరోగ్య శ్రీ మొదటగా రైతు రుణమాపి పేద మధ్యతరగతి పిల్లలకు పై చదువులు చదువుకునేందుకు పీజు రియాంబర్ మెంట్ జలయజ్ఞం ద్వారా రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు ఏంతో కృషి చేయడం జరిగిందఅని పలువురు గుర్తు చేసుకున్న ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఉమాపతి రెడీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. వెంకటేష్ ఎరుకలి యాదయ్య హన్మంత్ సన్యాసి కృష్ణయ పరిగి రాములు బి. యాదయ్య బోయిని బాల్ రాజు నర్సింలు సైదుపల్లి అంజి దాసరి యాదయ్య లాలు చౌడాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గూడెం ఎల్లప్ప గురుకుంట మల్లయ్య ఎస్ అంజయ్య పరిగి కృష్ణయ మందిపల్ బుచ్చయ్య పట్నం యాదయ్య ఎండి షమద్ బి. అంజి మోహన్ కృష్ణయ్య లక్ష్మన్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డు అందుకున్న మీసాల రామన్న



జనసముద్రం సెప్టెంబర్ 02 వీపనగండ్ల

మీసాల రామన్న కు గద్దర్ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు గిద్ద గళం రామ్ నర్సన్న ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తొర్రూర్ లో గద్దర్ అవార్డు కార్యక్రమలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి 10 జిల్లాల కళాకారులను ఎంపిక చేసుకొని, గద్దర్ అవార్డ్స్ ఇవ్వడం జరిగింది.

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత మీసాల రామన్నకు ప్రొఫెసర్ కాసి, గద్దర్ అన్న కూతురు వెన్నెల, డాక్టర్ ఏపూరి సోమన్న, గిద్దె రాం నర్సన్న, అంజన్న, నలగంటి శరత్ చమర్ చేతుల మీదగా మీసాల రామన్న అవార్డు అందుకోవడం జరిగినది. మీసాల రామన్న పాటలు పాడుతూ, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ న్యాయం కోసం పాట, మాటలతో ప్రజలను చైతన్యం చేయడం జరిగింది. గత రాష్ట్ర ప్రభుత్వంలో కళారత్నా అవార్డు, యువరత్న అవార్డు, దళిత రత్న అవార్డు, మరి అదే విధంగా అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత, నంది అవార్డులు ఇలా ఎన్నో అవార్డులు అందుకున్న రామన్న, ప్రజా యుద్ధ నౌక క్రి.శే.గద్దరన్న పేరు మీద అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మీసాల రామన్నకు గద్దర్ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా లోని కడెం ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్



ఖానాపూర్ నియోజకవర్గం ( జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 2

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కడెం నిండుకుండలా తయారైంది ఆదివారం రాత్రి 18 గేట్లు ఎత్తివేయడంతో ప్రాజెక్టును సోమవారం రోజున మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల సందర్శించారు ఈ సందర్భంగా ప్రాజెక్టు గేట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు రు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టు గేట్ల ద్వారా అధికారులు వీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు ప్రాజెక్టుకు దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు కార్యక్రమంలో పలు అధికారులు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలను తరలించడం మానుకోవాలి -బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:– భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ డిగ్రీ పురుషుల గురుకుల కళాశాల అనంతారం,యాదాద్రి భువనగిరి నీ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెవైఏం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ గారు మాట్లాడుతూ గత సంవత్సరంలో మంజూరై ఈ సంవత్సరం ప్రవేశాలు ప్రారంభించిన ఎం జె పి టి బి సి డబ్ల్యూ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ను తరలిస్తారు

అన్ని తేలుసుకొన్న కార్యకర్తలు నాకు సమాచార ఇవ్వగా హుట హుటిన కళాశాలకు వెళ్లి అక్కడి విద్యార్థులతో,అధ్యాపక బృందంని కలవడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలను కందుకూర్ మండలం,మహేశ్వరం నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా కు తరలించడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు.కళాశాలలో అడ్మిషన్స్ సరిగ్గా లేవని కారణం చెబుతూ ఈ కళాశాల తరలించడానికి కొంతమంది వ్యక్తులు కుట్ర పని తలరించడానికి ప్రయత్నిస్తున్నారు.గత ఎంతో కాలంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కోసం భువనగిరి విద్యార్థులు యువకులు,ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు ఇన్నాళ్లకు ఒక ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల భువనగిరికి వచ్చినట్టే వచ్చి మళ్లీ తరలించడం కాంగ్రెస్ నాయకుల దొంత వైఖరికి నిదర్శనం ఈ కళాశాలని తరలించకుండా ఉండడానికి యుమొర్చ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేయడానికి యువ మోర్చా కార్యకర్తల సిద్ధంగా ఉన్నారని వెంటనే ఈ ఆలోచన మానుకోవాలని ఆయన అన్నారు.అయ్యా ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి మీరు ఈ విషయంలో చొరవ తీసుకొని ఈ డిగ్రీ కళాశాల ఎక్కడికి వెళ్లకుండా మన భువనగిరి ప్రాంతంలో ఉండే విధంగా మీరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.గతంలో మెడికల్ కళాశాల తరలించడానికి ప్రయత్నించారు.అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని తరలించడానికి చేశారు.ఇలా అనేక విషయాల్లో భువనగిరికి అన్యాయం జరుగుతూనే ఉంది.దయచేసి ఈ డిగ్రీ కళాశాల ఇక్కడి నుండి తీసుకు వెళ్లకుండా మీరే ముందుండి నడవాలని ఈ డిగ్రీ కళాశాలను తరలించకుండా ఉండడానికి ఉన్నత అధికారులను కలుస్తామని,ఎన్ని ఆటంకాలు ఎదురైనా డిగ్రీ కళాశాలను వదులుకునే ప్రసక్తే లేదని ఎన్ని ఉద్యమాలు చేయడానికి అయినా యువమోర్చా సిద్ధంగా ఉందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కళాశాల సందర్శించిన వారిలో భువనగిరి పట్టణ మరియు మండల అధ్యక్షులు రత్నపురం బలరాం,చిర్గే సురేష్ రెడ్డి,యువ మోర్చా నాయకులు మంగు నరసింహారావు,రాళ్లబండి కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## కోత గురవుతున్న ఎడమ కాలవ కట్టకు తక్షణమే మనమత్తులు చేయించాలి - సామాజిక కార్యకర్త గంధం సైదులు



జనసముద్రం న్యూస్

మునగాల ప్రతినిధి సెప్టెంబర్ 2

నాగార్జునసాగర్ ప్రధాన ఎడమ కాలవకు నడిగూడెం మండలం రామాపురం కృష్ణానగర్ సమీపంలోని 117 కిలోమీటర్ల వద్ద బుంగపడి కోతకు గురవుతున్న కాలువ కట్టను తక్షణమే మరమ్మతులు చేయించాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ రమేష్ ని కోరారు. ఈ సందర్భంగా కాల్వకట్ట కోతకు గురైన ఫోటోలను ఆయనకు చూపించి కట్ట కోత గురైతే జరిగే నష్టాన్ని వివరించారు. ఇటీవల ఆ ప్రదేశంలో బుంగపడి రాకపోకలు ఇబ్బంది జరిగిన విషయాన్ని వివరించి ఆఫీసర్లు మరమ్మతులు చేయకపోవడం వలన తక్షణమే చేయించాలని కోరారు. స్పందించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీప్ ఇంజనీర్ నగేష్ హుజూర్నగర్ డిఇని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగిత రామచంద్రపురం వద్ద జరిగిన సంఘటన మళ్లీ ఉత్పన్నం కాకుండా ఇక్కడ కూడా జరగకుండా తక్షణమే ఆ ప్రదేశాన్ని పరిశీలించి మరమ్మతులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఈ హుజూర్నగర్ డి అని ఆదేశించారు.

## యువత సామాజిక సేవలో ముందుండాలి

### ఆశ్రమంలో అన్నదానం పాలు పండ్లు పంపిణీ చేస్తున్న పోలంపల్లి సుధాకర్ గౌడ్





జనసముద్రం న్యూస్

మునగాల ప్రతినిధి సెప్టెంబర్ 2

మునగాల మండలం ముకుందాపురం ఇందిరా వృధా అనాథ ఆశ్రమంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా అనాథ ఆశ్రమంలో రెండు రోజులుగా పస్తులు ఉంటున్న వృద్ధులకు సామాజిక సేవపరుడు మానతవాది బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ తక్షణమే స్పందించి వారికి అన్నదానం మరియు పాలు పండ్లు పంపిణీ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ ఇలాంటి సామాజిక కార్యక్రమంలో పాల్గొనటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎలాంటి ఆడంబరాలకు పోకుండా ఇలా పేదలకు సేవ చేయటం కన్న తల్లిదండ్రులకు సేవ చేసినట్టుగా మనం భావించవచ్చు అని పేర్కొన్నారు అదేవిధంగా యువత ఆడంబరాలకు పోకుండా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఇందిర అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు శ్రీమతి నాగిరెడ్డి విజయమ్మ గారు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లేపల్లి గోపి , దొంతగాని నాగేశ్వరావు , అమరబోయిన ఉపేందర్ , సురగని పరుశురాం తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.02, నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,గూడూరు నిఖిల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,తాజా మాజీ ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు నాయకులు సంధిగారి బసవయ్య,బండారు ఆగమయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,మన్నె బాలరాజు,గండు బసవయ్య యాదవ్,చింతల శ్రీనివాసరెడ్డి,నారగోని మహేష్,సామల వేణు,పంజాలశ్రీనివాస్ గౌడ్,లోకదాసు ఉప్పలయ్య,బద్దం వాసుదేవరెడ్డి,కాసులరఘునందన్,ఎండి.మోయిన్,తుమ్మ ల నరసింహారెడ్డి,మూడవత్ రాజేందర్ నాయక్,రంగోల్ల వంశీముదిరాజ్,సోమశివకుమార్,ఉప్పలంచిశ్రీకాంత్,గో రుకంటి మహేష్,పొట్ట శరత్,రంగోల్ల సతీష్,కాసుల అజయ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి. ముఖ్యమంత్రి సహాయనిది చెక్ ల పంపిణీ ఎర్రోళ్ల చైతన్య.



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్ 2: ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి నుండి వచ్చిన చెక్కులను గోపగోని ఎల్మమ్మ భర్త సమయ్య కు 60,000. మరియు ఎర్రోళ్ల రమాదేవి భర్త చంటి కి చేక్కులను అందజేసినట్లు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని రుణమాఫీ ఉచిత బస్సు ఉచిత కరెంటు తోపాటు వివిధ రకాలైన సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని

ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చైతన్య,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పల్లె బోయిన రాజు,శ్రీపతి మొగిలి,మల్లికార్జున్,మల్లయ్య ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన సింహ గర్జనను సెప్టెంబర్ 9న జరగబోయే గిరిజన సింహ గర్జనను విజయవంతం చేద్దాం రండి రా,దారండి

### – చౌడాపుర్ మండల సేవాలాల్ సేన ఇన్చార్జి అజయ్ నాయక్





(జనసముద్రం న్యూస్ సెప్టెంబర్2)

నిన్న జరిగిన పరిగి నియోజకవర్గంలో గిరిజనుల తీజ్ పండుగ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు జాటోత్ శంకర్ నాయక్ గారి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భుక్య సంజీవ్ నాయక్ ,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎన్.అజయ్ నాయక్, కె.రాజ్ కుమార్ నాయక్, జె.హరి చందర్ నాయక్, మక్త వెంకటాపూర్ మాజీ సర్పంచ్ జరుప్ల వెంకట్ నాయక్ అదేవిధంగా వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి తదితరులు విచ్చేయడం జరిగింది. చౌడాపూర్ మండల ఇన్చార్జ్ జరుప్లా అజయ్ నాయక్ మాట్లాడుతూ తీజ్ పండుగను గిరిజన ప్రజలు అంగరంగ వైభవంగా ప్రతి ఏటా జరుపుకోవాలని అన్నాను .అలాగే గిరిజన సంస్కృతి,సాంప్రదాయాలను రక్షించాలని , గిరిజన ప్రజలందరూ ఏకతాటిపై ఉండి మన రిజర్వేషన్లపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టి, 12 శాతం రిజర్వేషన్ సాధించాలని కోరారు.సెప్టెంబర్ 9వ తారీఖున హైదరాబాద్ నగరంలో ఇందిరా పార్కు లో జరగబోయే గిరిజన సింహ గర్జన సభను చౌడాపూర్ మండల గిరిజన ప్రజలందరూ హాజరు అయ్యి విజయవంతం చేయాలని సభాముఖంగా ప్రజలకు తెలియజేశారు.కొత్తగాఏర్పడినతండాగ్రామపంచాయతీలు కేవలం పేరుకే ఉన్నాయి తప్ప గత ప్రభుత్వం రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దలేదు.కావున రెవెన్యూ గ్రామపంచాయతీలుగా తీర్చదిద్దాలని కోరుతూ, అలాగే గిరిజనులపై జరుగుతున్న అన్యాయాల పట్ల న్యాయం కోసం సింహా గర్జన కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా సేవాలాల్ సేన సైనికులు, యువకులు, మహిళలు తదితరులు బారి ఎత్తున పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్కర బాధితులను ఆదుకోండి.. కాంగ్రెస్ పార్టీ యూవ నాయకులు కొత్తపల్లి రఘు





చౌడాపూర్ సెప్టెంబర్ 02( జనసముద్రం న్యూస్): చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఎడ్ల లాలు ఇల్లు అకాల వర్షానికి కూలిపోవడం జరిగింది.ఆ ఇంట్లో లాలు భార్య తొమ్మిది నెలల గర్భిణి,అతని తల్లి వృద్ధురాలు,తన కూతురు తో పాటు మొత్తం ఏడుగురు నివాసం ఉండేవారు.అదృష్టవశత్తు ప్రాణ నష్టం జరగలేదు.ఇల్లు కూలిపోవడం వల్ల కుటుంబ సభ్యులందరూ నిరాశ్రయులయ్యారు. సహాయం చేయాలంటూ ప్రభుత్వాన్ని రాజకీయ నాయకులను వేడుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూవ నాయకులు జంబూల రఘు మాట్లాడుతూ...ప్రకృతి విపత్కర బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నయ్యన్నారు.అలాగే ఇళ్లతో పాటు వర్షం దాటికి రైతులు పంటలను కూడా నష్టపోతున్నట్లు తెలుస్తుంది.అలాంటి రైతు నష్టాన్ని అంచన వేసి అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు అండగా ఉండాలని అధికారులను రఘు కోరారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి...
- చిగురుమామిడిలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ బండి రాజేష్....



చిగురుమామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ హెచ్చరించారు. సోమవారం చిగురుమామిడి, సుందరగిరి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై తమ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడుహెల్మెట్ధరించివెళ్లాలనిసూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి తమ విలువైన ప్రాణాలను కోల్పోవడంతోపాటు తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఎస్సై ఆవేదన వ్యక్తం చేశారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని,హెల్మెట్ బరువు కాదని బాధ్యతగావినియోగించాలని చెప్పారు.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లే వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, లైసెన్స్ పత్రాలు పరిశీలించి లేనివారికి జరిమానా విధించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యంసేవించినసందర్భంలోనేఎక్కువనేరాలుజరుగుతున్నాయని వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వినాయక చవితి పండుగలో భాగంగా మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రతి ఇంటింటా విషజ్వరాలు

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ



కరీంనగర్(జనసముద్రం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోగల ఇంటింటికి ఇద్దరు చొప్పున విషజ్వరాలతో బాధపడుతున్నారు. ఈ విషజ్వరాల నియంత్రణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అంతేకాకుండా గ్రామ పంచాయతీలలో ఎక్కడ కూడా బ్లీచింగ్ పౌడర్ గాని దోమల మందు పిచికారి చేయక పోవడంతో ప్రతి ఒక్కరూ విషజ్వరాల బారిన పడటం వలన ప్రాణాలు కాపాడుకోవడం కోసం ప్రైవేట్ దవాఖాన్లకు వెళితే అక్కడ విపరీతమైనఫీజులువసూల్లతోప్రజలనుదోచుకుంటున్నారు . నిరు పేదలు వారికి ఆర్థిక స్థోమతలేక ఉన్నవి అమ్ముకునే పరిస్థితి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి ఇంటింటా జ్వరాల సర్వే చేయాలని, జ్వరాల భారిన పడిన వారింటికివెళ్లి తగిన చికిత్సను అందించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

సెప్టెంబర్ 02, జనసముద్రం దినపత్రిక

ఉప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో శ్రావణ మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు ,అలంకరణ దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు రాజు గోపాల్ చారి,పల్లెర్ల గోపి,చోల్లేటి బ్రహ్మ చారి,శ్రీనివాస్,శ్రీధర్, గౌతమ్,శమిర్ పేట హనుమంతు రెడ్డి,మందుముల అంజిరెడ్డి, గుజ్జల నర్సింహ రెడ్డి,మమిడ్ల బాల్‌రాజు,సురేష్, నర్సింహచారి,మహేష్‌చారి,ప్రకాశ్,గడ్డం పాపి రెడ్డి, అనిల్‌రెడ్డి,రాంప్రకాష్,రాజు,తురయిదాస్,మహేష్,రమేష్ చారి,గుముడెల్లిక్రిష్ణ,సంతోష్,సాయి,నర్సింగ్ రావు, మల్లేశ్,సుత్తి రెడ్డి,పాపయ్య గౌడ్,శివ కుమార్,ముదిగొండ రావి, అంజిరెడ్డి,కృష్ణ,చారి,శ్రీనివాస్ రావు, బాల్ రాజు, కృష్ణ,మొహన్,క్రిష్ణ రెడ్డి,పసుపు నెటి రమేష్,పవన్‌కుమార్, వెంకటేశ్,భవానిశంకర్,సాయిరాం,సంతోష్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం





యాదాద్రి భువనగిరి జిల్లా

సెప్టెంబర్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్,ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మాజీ ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు రక్తాన్ని కృష్ణ,పంజాల ఆంజనేయులు గౌడ్,లబ్ధిదారులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్

జనసముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి సెప్టెంబర్ 2 మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నందున మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ ఆదివారం మునగాల మండల కేంద్రంలో పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో చెరువు పరివాహక ప్రాంతంలో నీటిలోకి, చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని విద్యుత్ స్తంభాలకు ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు వాటి దగ్గరకు వెళ్ళొద్దన్నారు. పొలాల వద్దకు వెళ్ళినప్పుడు మెరుపుల సమయంలో చెట్ల కింద ఉండరాదని, పురాతనమైన ఇండ్లలో ఉండరాదని అన్నారు.




# మూసీ ప్రక్షాళన చేపట్టి గోదావరి,కృష్ణా జలాలను అందించాలని నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయండి

## – మూసీ ప్రక్షాళన – గోదావరి,కృష్ణ జలాల సాధన వేదిక జిల్లా కో- కన్వీనర్ కొండమడుగు నర్సింహ పిలుపు



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.02,

భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:– మూసీ ప్రక్షాళన చేసి ప్రత్యామ్నాయంగా కృష్ణ ,గోదావరి జలాలు అందించాలని ఈ నెల 6 తేదీన వలిగొండ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ప్రాంతీయ " సదస్సు" ను జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన – గోదావరి, కృష్ణ జలాల సాధన వేదిక జిల్లా కో– కన్వీనర్ కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు.సోమవారం బీబీనగర్ మండల పరిధిలోని మగ్ధుంపల్లి గ్రామంలో వేదిక సభ్యులు రైతులతో కలిసి సదస్సును జయప్రదం చేయాలని "గోడపత్రికను" ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ నాడు మూసీ యాదాద్రి భువనగిరి జిల్లాలోని సగం మండలాల ప్రజలకు సాగు,తాగునీరు అందించిన జీవధారగా ఉండేదని నేడు పాలకుల తప్పుడు విధానాలతో,పట్టీ పట్టని విధానాలతో నేడు పరిశ్రమల కాలుష్యంతో మురికి కూపముగా మారి ప్రజల,రైతుల,వృత్తిదారుల ప్రాణాలను హరించే విష కాలుష్యముగా మారిందని అన్నారు.మూసీ నది పరివాహక ప్రాంతం వెంట 12 వేలకు పైగా పరిశ్రమల నుండి వెలువడే పారిశ్రామిక వ్యర్థాలు,హైదరాబాదు నగర డ్రైనేజీ నీళ్లు మూసీలో కలవడం వల్ల మూసీ నీరు మొత్తము కలుషితమవుతుందని అన్నారు.ఈ నీళ్లతో పంటలు పండించడం వల్ల ఆ నీళ్లలో ఉన్న రసాయనాలు,వ్యర్థ పదార్థాలు పంటలోకి చేరి ఆ పంటలను మనము తినడం వల్ల మన ఆరోగ్యాల పైన,జీవన విధానం పైన ప్రమాదం చూపుతుందని అన్నారు.

క్యాన్సరు,చర్మ వ్యాధులు,కీళ్ల నొప్పులు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మూసీ ప్రాంత ప్రజలు తమ జీవితాలను కోల్పోతున్నారని అన్నారు. మూసీ జలకాలుష్యంనుండి ప్రజలు,జీవరాసులు,జలచరాలు విక్తి చెందాలంటే మూసీని ప్రక్షాళన చేసి గోదావరి,కృష్ణా జలాలను అందించాలని,బునాదిగాని కాలువను,ఇతర పెండింగ్లో ఉన్న కాలువలను వెంటనే పూర్తి చేయాలని,కాలువలలో భూములు కోల్పోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో బీబీనగర్,భువనగిరి,వలిగొండ,మోటకొండూర్,ఆత్మకూరు,మోత్కూరు,అడ్డగూడూర్ మండలాలకు చెందినవారితోప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో ఈ ప్రాంత రైతాంగము,వ్యవసాయ కూలీలు,వృత్తిదారులు,కాలుష్యాన్ని వ్యతిరేకించే మేధావులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయాలి నర్సింహ కొరినారు.ఈ కార్యక్రమంలో వేదిక మండల నాయకులు గాడి శ్రీనివాస్,కందాడి దేవేందర్,బండారి శ్రావణ్,రైతులు గోరుకంట్టి శ్రీశైలం,మాదసంపత్,బండారిబుచ్చిరాములు,పెరమళ్ళ చంద్రయ్య,కాసాని అయిలయ్య,జూపల్లి నరసింహ,దప్పు స్వామి,సుంచు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్





కామేపల్లి జనసముద్రం సెప్టెంబర్ 2:

డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో ముఖ్యంగా పేద ప్రజల హృదయాలలో, ప్రతిపేద విద్యార్థుల కుటుంబాలలో చిరస్మరణీయుడుగా జీవితకాలం నిలిచిపోతారని, వారు లేని లోటు తెలుగు రాష్ట్రాల ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ వైయస్ బ్రతికి ఉంటే రాష్ట్ర, దేశ పురోగతి వేరే లాగా ఉండేదని, ఈనాడు పేద విద్యార్థులుఇంజనీరింగ్, డాక్టర్స్, పెద్దపెద్ద ఉన్నత చదువులు చదువుతున్నారంటే వైస్సార్ పెట్టిన బిక్ష అని, 2004 నుండి 2009 వరకు తెలుగు రాష్ట్రాలకు ఒక స్వర్ణ యుగం గా మిగిలిపోయిందని, అంతకుముందు చదువుకోవాలంటే పేద విద్యార్థులు డబ్బులు పోసి ఇతర రాష్ట్రంలో చదివే పరిస్థితి లేదని, ఈనాడు ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదువుతున్నారని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సంపాదించి న వారి కుటుంబాలలో వెలుగులు నింపారని తెలిపారు. 108, ఆరోగ్యశ్రీ,, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు ఉచిత కరెంటు లాంటి పథకాలు రాజకీయాలకతీతంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు జీవితకాలం గుర్తుండిపోతాయని, వారు మొదలుపెట్టిన పథకాలు ఈనాటి వరకు అమలు అవుతున్నాయని, వైయస్ కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా అపర భగీరథుడు లాగా జలయజ్ఞం నిర్వహించి ఎన్నో ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని, గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.కె పతే మహమ్మద్, భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్,ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎస్.కె రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య,బద్దల శేఖర్, నాగండ్ల జగ్గయ్య, పల్లపు ప్రసాద్, దాసరి గురేష్ గుండ్ల చిరంజీవి, బొమ్మగాని పిచ్చయ్య బొమ్మ గాని శ్రీను, కారంగులనాగరాజు,పగిడిపల్లి రాములు, రాయల నాగ శంకర్ వెంకటేష్ భరత్, అంబడిపూడి వెంకటయ్య చల్ల వెంకన్న బత్తుల రాంబాబు,మరియు తదితరులు పాల్గొన్నారు

# ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభినది దిగువకు పరవళ్ళు తొక్కుతున్న డిండి ప్రాజెక్టు

-ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్న:- ప్రజలు,ఆయకట్టు రైతాంగం
-సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి:- ప్రజలు
-పరివాహక ప్రాంత గ్రామాలలో దండోరా వేయించాలి:-ఇరిగేషన్ అధికారులు





జనసముద్రం సెప్టెంబర్ 02: డిండి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల గత మూడు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారి ఎన్ హెచ్ 765 మార్గ మధ్యలోని నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో గల డిండి ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కురిసిన అధిక వర్షపాతంతో దుందుభినది తీవ్రస్థాయిలో ప్రవహిస్తూ ఆదివారం డిండి ప్రాజెక్టును 18 గంటలలోపు నిండుకుండలా ఏర్పర్చి రాత్రి 12 గంటల సమయంలో డ్యాం పై రెండు అడుగుల మేర వరదనీరు దిగువకు పరవళ్ళు తొక్కుచున్నది.ప్రాజెక్టు గరిష్ట నీటిమట్ట 36 అడుగులు కాగా గత మూడు రోజుల క్రితం ప్రాజెక్టులో అడుగంటి 14 అడుగుల నీటిమట్టం ఉండడంతో ఆయకట్టు రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్న సమయంలో వరుణ దేవుడు కరుణించి భారీ వర్షాలు కురిపించడంతో దుందుభి నది ఉధృతంగా ప్రవహిస్తూ 36 అడుగుల మేర గరిష్ట నీటి మట్టానికి చేరి డిండి ప్రాజెక్టు వరద నీరు దిగువకు పరవళ్ళు తొక్కుతున్న ఆనందంలో గ్రామ ప్రజలు,మండలంలోని ప్రజలు, ఆయకట్టు రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.సోమవారం డిండిప్రాజెక్టు పరిసర ప్రాంత ప్రజలు మండలంలోని ప్రజలు తండోపతండాలుగా ప్రాజెక్టు వద్దకు వచ్చి ఆనందంతో ప్రాజెక్టు దృశ్యాలను తమ సెల్ ఫోన్లు, కెమెరాలలోబంధిస్తూప్రవాహఅందాలనుతిలకిస్తున్నారు.ప్రాజెక్టు వద్ద చేపలు,చేపల వంటకాలు అమ్మి పలువురు జీవనోపాధి పొందుతున్నారు.హైదరాబాద్ మరియు సుదూర,పరిసర ప్రాంతాల సందర్శకుల, పర్యాటకుల తాకిడి ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఈ సందర్భంగా డిండి ఇరిగేషన్ డివిజన్ నెంబర్ 8 వారు డిండి వాగు పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగాఉండాలని,రెవిన్యూ,పోలీస్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు కోరారు.ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీళ్లు రావడంతో ప్రాజెక్టులోకి 55 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని అదే సంఖ్యలో డిండి ప్రాజెక్టు నుండి అవుట్ ఫ్లో అవుతుందని ఇరిగేషన్ అధికారులు తెలియజేశారు.డిండి వాగు పరివాహక ప్రాంతమైన గ్రామాలలోని ప్రజలు,పశువుల కాపరులు,గొర్రెల కాపరులు,చేపలు పట్టేవారు, రైతులు వాగు దగ్గరికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలతో తమ గ్రామాలలో దండోరా వేయించాలని ఇరిగేషన్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రుద్రవెల్లి బ్రిడ్జిని మూసి వరదను పరిశీలించిన జిల్లా కలెక్టర్







యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.02.

భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీటి వరద ప్రభావం భారీగా కనిపిస్తుంది.ముందస్తు చర్యగా జిల్లా కలెక్టర్ హనుమంతుకె.జండగే,బీబీనగర్మండల తహసిల్దార్ శ్రీధర్,మండల స్పెషల్ ఆఫీసర్ సుభాషిని,మండల ప్రజా పరిషత్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులు రుద్రవెల్లి మూసి పర్యటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ రుద్రవెల్లి నుండి పోచంపల్లి వెళ్లే రాకపోకలను నిలిపివేశారు.గ్రామపంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణ చేయమని సూచించారు.ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాల్సిందే అని కోరారు.



# ఇదెక్కడి బుల్డోజర్ న్యాయం?

### నిందితుడైతే ఇల్లు కూల్చేస్తారా .. చట్ట ప్రక్రియ పాటించరా?

### పలు రాష్ట్రాల తీరుపై సుప్రీంకోర్టు సీరియస్

### మార్గదర్శకాలను రూపొందిస్తామని స్పష్టీకరణ

న్యూఢిల్లీ: బుల్డోజర్ న్యాయంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఓ వ్యక్తి నిందితుడు అయినంత మాత్రానఅతడి ఇల్లు కూల్చేస్తారా? అని నిలదీసింది. పలు రాష్ట్రాల్లోని బుల్డోజర్ సంస్కృతిపై అసహనం వ్యక్తం చేసింది. క్రిమినల్ కేసుల్లో నిందితులైన వారి ఇళ్లను కొన్ని రాష్ట్రాల్లో బుల్డోజర్లతో కూల్చివేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. సమస్యలు పరిష్కరించడానికి బుల్డోజర్ న్యాయం సరికాదని, ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయడానికి మార్గదర్శకాలు రూపొందించాల్సి ఉందని పేర్కొంది. 'నిందితుడైనంత మాత్రాన అతని ఇల్లు కూల్చేస్తారా? ఒకవేళ అతన్ని దోషిగా న్యాయస్థానం తేల్చినా.. ఇల్లు కూల్చడానికి వీల్లేదు. దానికి చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి' అని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. పలు రాష్ట్రాల్లో ఇళ్ల కూల్చివేతపై దాఖలైన వేర్వేరు పిటిషన్లను సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం విచారించింది. "ఆరోపణలు ఉన్నంత మాత్రాన ఇల్లు ఎందుకు కూల్చివేయాలి. దోషి అయినప్పటికీ ఇల్లు కూల్చివేయలేం" అని జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. దీంతోపాటు అనధికార నిర్మాణాలను, ఆక్రమణలను కోర్టు రక్షించదని, అయితే వీటికి కొన్ని మార్గదర్శకాలు అవసరమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి సమస్యలకు పరిష్కారాలు అందజేయాలని ఇరుపక్షాలను ధర్మాసనం కోరింది. ఆయా ప్రతిపాదనలు సీనియర్ న్యాయవాది నచికేత జోషికి సమర్పించాలని, వాటిని క్రోడీకరించి కోర్టుకు అందజేయాలని సూచించింది. నిందితుల స్థిరాస్తుల ధ్వంసాన్ని అడ్డుకోవడానికి తాము అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలను జారీచేస్తామని తెలిపింది.

**రోడ్లను ఆక్రమిస్తే గుడులైనా వదలం..**

ఏదైనా నేరంలో ప్రమేయం ఉన్నంత మాత్రాన.. అతని స్థిరాస్తి కూల్చివేతకు అది భూమిక కాబోదని ఇదివరకే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో స్పష్టం చేశామని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విన్నవించారు. మున్సిపల్ నిబంధనలను లేదా అక్కడి ప్రాధికార సంస్థ నిబంధనలను ఉల్లంఘిస్తేనే.. కూల్చివేతలు ఉంటాయని అందులో స్పష్టం చేశామని యూపీ తరఫున హాజరైన మెహతా తెలిపారు. యజమాని క్రిమినల్ కేసుల్లో నిందితుడనే కారణంతో ఏ స్థిరాస్తిని కూల్చివేయబోమన్నారు. 'మీరు ఇదే వాదనకు కట్టుబడి ఉన్నామంటే.. మేము దీన్ని రికార్డు చేసుకుంటాం. అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీచేస్తాం. రహదారులపై ఎలాంటి ఆక్రమ నిర్మాణాన్ని, ఆక్రమణలనూ మేము రక్షించబోవడం లేదు. రహదారులపై గుడులున్నా వదిలిపెట్టబోం' అని ధర్మాసనం పేర్కొంది. 'కూ ల్చివేతలు చట్టానికి లోబడి ఉండాలి. కానీ చట్టాన్ని అతిక్రమించి జరగడమే చూస్తున్నాం' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను సెప్టెంబరు 17కు వాయిదా వేసింది.

## ముమ్మాటికీ మానవ తప్పిదమే: వైఎస్ జగన్

అమరావతి: భారీ వరదలకు విజయవాడ మునిగిపోవడానికి మానవ తప్పిదాలే (మ్యాన్ మేడ్ ఫ్లడ్స్) కారణమని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తేల్చి చెప్పారు. సీఎం చంద్రబాబు సర్కారు ఘోర తప్పిదం వల్లే విజయవాడ నగరం విలవిల్లాడుతోందని.. గతంలో ఎన్నడూ ఇంత విపత్తు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కనీసం మంచినీరు కూడా సరఫరా చేయడం లేదని.. పునరావాస శిబిరాలను ఏర్పాటు చేయలేదని.. ఎలాంటి సహాయక చర్యలూ చేపట్టడం లేదని మండిపడ్డారు. రెండు రోజులుగా వరద బాధితులకు కనీసం ఆహారం కూడా అందడం లేదని.. వారిని తరలించేందుకు తగిన సంఖ్యలో బోట్లు కూడా సమకూర్చలేదని పేర్కొన్నారు. నిజంగా ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. ఇంతకుముందు ఇప్పటికన్నా ఎక్కువ వర్షాలు కురిశాయని.. కానీ ఏరోజూ ప్రజలు ఈ స్థాయిలో బాధ పడలేదని గుర్తు చేశారు. ఇకనైనా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి పరిపాలనపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబుకు హితవు పలికారు. వరద బాధితులకు తక్షణమే క్షమాపణలు చెప్పి సహాయ చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబును డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో వైఎస్ జగన్ పర్యటించారు. ఫ్లై ఓవర్ మీదుగా వాహనంలో సింగ్ నగర్ వెళ్లేందుకు అనుమతించకపోవడంతో వైఎస్ జగన్ నడుచుకుంటూ సింగ్‌నగర్, ముత్యాలంపాడు, ప్రకాశ్‌నగర్ ప్రాంతాలకు వెళ్లారు. నడుం లోతు నీళ్లలో కూడా నడుచుకుంటూ వెళ్లి వరద బాధితులను వైఎస్ జగన్ వ్యక్తిగతంగా కలుసుకున్నారు. వారి కష్టాలు.. అందిన సాయాన్ని ఆరా తీశారు. తిండి, నీరు లేక రెండు రోజులుగా తాము నానా ఇబ్బందులు పడుతున్నా.. కనీసం పట్టించుకున్న వారు లేరని, ఎక్కడికైనా వెళ్లిపోదామంటే, బోట్లు కూడా ఏర్పాటు చేయలేదంటూ వరద బాధితులు వైఎస్ జగన్ వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి బాధలు సావధానంగా విన్న వైఎస్ జగన్ ఓదార్చారు. మీ తరఫున పోరాడుతానని వరద బాధితులకు హామీ ఇచ్చారు.

## ధైర్యంగా ఉండండి

### బాధితులందరినీ ఆదుకుంటాం.. సాయమందే దాకా బెజవాడలోనే ఉంటా

### చివరి ప్రాంతాల బాధితులకూ సాయం: ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, సెప్టెంబరు 2 : వరద నీటిలో చిక్కుకున్న బాధితులు ఎవరూ భయపడాల్సిన పని లేదని, అందరినీ ఆదుకుంటామని, అందరూ ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. బాధితులకు అవసరమైన సహాయక చర్యలన్నీ చేపడుతామని, తాను ఇక్కడే (విజయవాడ) ఉంటానని చెప్పారు. ఆదివారం నుంచి రెండు రోజులుగా విజయవాడలోనే ఉంటూ పగలూ, రాత్రీ నిర్విరామంగా సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటున్నారు. సోమవారం ఉదయమే సింగ్‌నగర్‌లో ముంపు ప్రాంత బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'బాధితులందరికీ ఆహార ప్యాకెట్లు, పాలు, మంచినీళ్లు, బిస్కెట్లు అన్నీ వెళ్తున్నాయి. చివరి ప్రాంతాల బాధితులకు కూడా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. బాధితుల్లో కొంతమంది పేషెంట్లు, చిన్నపిల్లలు, వృద్ధులు ఉన్నారు. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు అన్నారు. పేషెంట్లను ఆస్పత్రులకు తీసుకెళ్లడానికి వాహనాలు రావడం లేదని ఈ సందర్భంగా కొందరు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 'ఒక గంట టైమ్ ఇవ్వండి. అన్నీ స్ట్రీమ్‌లైన్ చేస్తాను. 110 పైగా బోట్లు బాధితుల సహాయక చర్యల్లో పని చేస్తున్నాయి. వర్షం పడుతున్నా ఎక్కడా సహాయక చర్యలను ఆపకుండా కొనసాగిస్తున్నాం. ఎప్పుడూ రానంత వరద వచ్చింది. బాధితులను ఆదుకునేందుకు అన్నివిధాలుగా కష్టపడుతున్నాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. సోమవారం విజయవాడ కలెక్టరేట్ కేంద్రంగా చంద్రబాబు పర్యవేక్షణ జరిపారు.

# వరద విధ్వంసం



ఎక్కువ నష్టం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కలసి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు తమ జిల్లాల్లో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 110 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి.. 4వేల మందిని వాటిలోకి తరలించారు.

**ఖమ్మం సర్వం మున్నేరార్పణం**

భారీ వరదలతో ఖమ్మం జిల్లాలోని మున్నేరు పరీవాహక ప్రాంతం అల్లకల్లోలమైంది. వరద తాకిడితో పదులకొద్దీ ఇళ్లు నేలమట్టం అయ్యాయి. వందలాది ఇళ్ల పైకప్పులు, గోడలు కూలిపోయాయి. ఇళ్లలో ఉన్న వస్తువులతోపాటు ద్విచక్ర వాహనాలు, కార్లు కూడా కొట్టుకుపోయాయి. ఒక్కసారిగా వచ్చిన వరదతో లోతట్టు ప్రాంత ప్రజలు కట్టుబట్టలతో పునరావాస కేంద్రాలకు చేరారు. ఖమ్మం నగరంతోపాటు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మంరూరల్ మండల పరిధిలో ఇళ్లు దెబ్బతిన్నాయి. ఫ్రిడ్జ్‌లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రి తడిసి దెబ్బతిన్నాయి. ఖమ్మంలోని మోతీనగర్‌లో ఓ కుటుంబం దాచుకున్న బంగారం, డబ్బులు వరదనీటిలో కొట్టుకుపోయాయి. ఎఫ్‌సీఐ గోడౌన్ వద్ద 250కిపైగా లారీలు నీట మునిగిపోయాయి. ఒక్కో లారీ మరమ్మతుకు రూ.లక్షకుపైగా ఖర్చవుతుందని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు జిల్లాలోని ఆకేరు వాగు పొంగి తిరుమలాయపాలెం మండలాన్ని ముంచెత్తింది. పాలేరు వరదతో కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ఖమ్మం నగరంలో రామన్నపేట, వెంకటేశ్వరనగర్, పద్మావతినగర్, సారథినగర్, మామిళ్లగూడెం, బొక్కలగడ్డ, కాల్వొడ్డు, నయాబజార్, మంచికంటి నగర్, మోతీనగర్, పెద్దమ్మతల్లిగుడి రోడ్డు, ప్రకాశ్‌నగర్, దంసలాపురం కాలనీ.. ఖమ్మంరూరల్ మండలంలోని పోలేపల్లి, సాయిగణేష్‌నగర్, కరుణగిరి, పెద్దతండా ప్రాంతాలు, చింతకాని, ముదిగొండ, మదిర, ఎర్రుపాలెం మండలాల్లోని పలు గ్రామాల్లో తీవ్ర నష్టం జరిగింది. మున్నేరు వరద తగ్గడంతో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. రోడ్లపై ఉన్న బురదను తొలగిస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులు ఇళ్లకు చేరుకొని అన్నీ శుభ్రం చేసుకుంటున్నారు.

**యంత్రాంగం విఫలమవడంతోనే..**

మున్నేరు వరద విషయంలో ప్రజలను అప్రమత్తం చేయడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి. గత ఏడాది కూడా జూలై 26 అర్ధరాత్రి నుంచి రెండు రోజుల పాటు మున్నేరు పరీవాహక ప్రాంతాన్ని వరద ముంచింది. ఆ సమయంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ, పునరావాస కేంద్రాలకు తరలించారు. కానీ ఈసారి అదే తరహాలో మున్నేరుకు భారీ వరద వస్తున్నా.. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయడంలో విఫలమయ్యారని స్థానికులు మండిపడుతున్నారు.

**జల విలయంలోనే మహబూబాబాద్!**

భారీ వర్షాలతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో, అందులోనూ మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర విధ్వంసం జరిగింది. నెల్లికుదురు మండలం రావిరాల మొదలుకొని వందలాది గ్రామాలు నీట మునిగాయి. చాలా గ్రామాల చుట్టూ ఇంకా వరద కొనసాగుతుండటంతో జలదిగ్బంధంలోనే ఉండిపోయాయి. ప్రజలు ఇళ్లలో తడిసిపోయిన సామగ్రిని చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తేరుకొని తొగర్రాయి, కూచిపూడి గ్రామాలు**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో అంతర గంగ వరదతో కకావికలమైన తొగర్రాయి, కూచిపూడి గ్రామాలు సోమవారం కూడా తేరుకోలేదు. ఆ రెండు గ్రామాలు 70శాతానికిపైగా మునగడంతో.. ప్రజలు నిత్యవసర వస్తువులతోపాటు పంట పొలాలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. తొగలర్రాయి, కూచిపూడి, గణపవరంలలో వెయ్యికి పైగా వ్యవసాయ మోటార్లు కొట్టుకుపోయినట్టు రైతులు వాపోతున్నారు. కోదాడ మండలంలో తీవ్రంగా నష్టపోయిన తొగర్రాయి, కూచిపూడి గ్రామాలను ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సోమవారం సందర్శించారు. ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

**మిగిలింది కట్టుబట్టలే!**

ఈ ఫొటోలో కనిపిస్తున్నది సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం నారాయణపురం చెరువు పక్కన ఉన్న మోహనరావు ఇల్లు. ఇంటి ముందు ఎయిర్ కంప్రెషర్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. శనివారం సాయంత్రం భారీ వర్షాలతో చెరువు కట్ట తెగడంతో నీరంతా ఒక్కసారిగా ముంచెత్తింది. మోహన్‌రావు, ఆయన భార్య, ఇద్దరు కుమారులు దూరంగా పరుగెత్తి ప్రాణాలు కాపాడుకున్నారు. కానీ ఇల్లు దెబ్బతిన్నది, సామగ్రి అంతా కొట్టుకుపోయింది. తమకు కట్టుబట్టలే మిగిలాయని మోహనరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఏ ఇల్లు చూసినా ఇదే దుస్థితి**

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో వరద బీభత్సానికి అన్ని ఇళ్లలో బియ్యం, నిత్యావసరాలు, ఇతర సామగ్రి అంతా తడిసి పాడైపోయాయి. "తినడానికి తిండి గింజలు లేకుండా పోయి బతకలేని పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఆదుకుని నిరుపేద కుటుంబాలను చేరదీయాలి" అని గ్రామానికి చెందిన రాస యాకన్న ఆవేదన కోరుతున్నాడు. తడిసిపోయిన బియ్యాన్ని బయటపడేస్తూ తన ఆవేదన వ్యక్తం చేశాడు.

**ఫారంలో ఒక్క కోడీ మిగల్లేదు..**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో బెజ్జం సమ్మయ్య, ఎస్కే అమీర్ కలిసి కోళ్లఫారం నడుపుతున్నారు. ఆదివారం భారీ వర్షంతో ఫారంలోకి వరద ముంచెత్తింది. ఒక్కటీ మిగలకుండా రెండున్నర వేల కోళ్లు మృతి చెందాయి. "ఒక్కో కోడి కేజీన్నర బరువుదాకా పెరిగింది. నాలుగైదు రోజుల్లో కంపెనీ వారికి అప్పగించాల్సి ఉంది. అలాంటిది నోటిదాకా వచ్చిన కూడును వరద లాగేసింది.." అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**పొలాల నిండా.. కంకర, ఇసుక**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం వెంకటగిరి రోడ్డుకు సమీపంలోని వరిచేన్లలో వేసిన కంకర, ఇసుక మేటలివి. ఇటీవల ఇక్కడ రోడ్డు పనులు ప్రారంభించారు. దానికోసం తెచ్చిన కంకర, ఇసుక అంతా వరదకు కొట్టుకొచ్చి పొలాల్లో చేరింది. తిరిగి పొలాన్ని బాగు చేసుకోవాలంటే చాలా ఖర్చవుతుందని రైతులు వాపోతున్నారు.

# ముంపులోనే 2 లక్షల మంది



భవానీపురం, బ్యారేజీ దిగువన ఉన్న రామలింగేశ్వరనగర్ ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. కృష్ణానది వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో ప్రకాశం బ్యారేజీ నుంచి వరద బయటకు వచ్చి బెర్మ్ పార్కును ముంచేసింది. జాతీయరహదారి మీదుగా భవానీపురంలోకి వరద ప్రవేశించడంతో ఆ ప్రాంతంలో మూడు అడుగుల మేర వరద నీరు నిలిచిపోయింది. మరోవైపు రామలింగేశ్వరనగర్ ప్రాంతంలో కృష్ణానదిలోకి కలిసే ఔట్‌ఫాల్ డ్రైన్ల నుంచి వరద నీరు ఎగతన్నడంతో ఆ ప్రాంతంలో నాలుగు అడుగులుపైగా వరద వచ్చేసింది. మరోవైపు బుడమేరు వరద సోమవారం రెండో రోజూ కొనసాగింది. సహాయక చర్యలు పూర్తిస్థాయిలో అందడం లేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేయడం కనిపించింది. చంద్రబాబు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సమస్త యంత్రాంగాన్ని రంగంలోకి దింపి పరుగులు పెట్టిస్తున్నా.. ఇంకా వేలాదిమంది సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

**బుడమేరు డైవర్షన్ చానల్ కుదేలు**

విజయవాడ దుఖ:దాయనిగా పేరున్న బుడమేరుకు వరద వస్తే దాని పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలతోపాటు విజయవాడ పల్లపు ప్రాంతాల ప్రజలకు కంటి మీద కునుకుండదు. గడిచిన 40 ఏళ్లలో బుడమేరుకు ఈ స్థాయిలో వరద వచ్చింది లేదు. అయితే శని, ఆదివారాల్లో బుడమేరుకు 35 వేల క్యూసెక్కుల మేర భారీ వరద వచ్చి చేరింది. ఇలా వస్తున్న వరదను బుడమేరు డైవర్షన్ చానల్ (బీడీసీ) ద్వారా మళ్లించడంతో ఎడమ వైపు ఉన్న కట్టకు కవులూరు – శాంతినగర్ గ్రామాల మధ్య మూడు చోట్ల గండ్లు పడ్డాయి. కుడి వైపు కట్టకు ఏడు చోట్లకు పైగా గండ్లు పడ్డాయి. దీంతో కృష్ణానదికి చేరాల్సిన వరద మొత్తం విజయవాడ వైపు వచ్చేసింది. డైవర్షన్ చానల్ ద్వారా కృష్ణా నదికి చేరిన బుడమేరు వరద సైతం కృష్ణా వరద ఉధృతితో వెనక్కి తన్నడంతో గండ్ల నుంచి మరింత ఎక్కువగా బుడమేరు వరద విజయవాడను ముంచెత్తింది. మరోవైపు ఊహించని వరద బుడమేరును తాకడంతో వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ 11 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఆ వరద మొత్తం కవులూరు, ఈలప్రోలు, పైడూరుపాడు, కొత్తూరు తాడేపల్లి, భవానీపురం, గొల్లపూడి, జక్కంపూడి, రాయనపాడు గ్రామాలతోపాటు విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతాన్ని ముంచెత్తింది. అధికారుల ప్రణాళిక లోపంతో దిగువ ప్రాంతాలను అప్రమత్తం చేయకపోవడంతో లక్షలాది మంది భారీగా ముంపు ప్రభావానికి గురయ్యారు. గత వైసీపీ ప్రభుత్వంలో బీడీసీ కట్టల బలోపేతానికి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. అంతకుముందు 2016లో టీడీపీ ప్రభుత్వం... కట్టలపై జంగిల్ క్లియర్ చేసి గ్రావెల్‌తో కట్టలను బలోపేతం చేశారు. ఆ తర్వాత పట్టించుకున్నది లేదు.

**జాతీయ రహదారిపై అవస్థలు..**

ఆదివారం మునేరు ఉధృతితో నందిగామ మండలం ఐతవరం వద్ద జాతీయ రహదారిపైకి వరద రావడంతో హైదరాబాద్ నుంచి విజయవాడకు రాకపోకలు స్తంభించాయి. వందలాది వాహనాలు జాతీయ రహదారిపై నిలిచిపోయాయి. సోమవారం సాయంత్రానికి మునేరు శాంతించడంతో రాత్రి నుంచి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. జగ్గయ్యపేట మండలం గరికపాడు వద్ద హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయరహదారిపై ఉన్న వంతెన అప్రోచ్ రోడ్డు వరద ఉధృతికి కోసుకుపోయింది. హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను, విజయవాడ వైపు వచ్చే వాహనాలను ఇతర మార్గాల్లో మళ్లించినప్పటికీ లారీలు, భారీ వాహనాల సిబ్బంది, బస్సుల్లోని ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారు.తినడానికి తిండి, కనీసం గొంతు తడుపుకొనేందుకు మంచినీళ్లు సైతం దొరక్క అల్లాడిపోవాల్సి వచ్చింది. వరద మధ్యలో మెరక ప్రాంతంలో 40కి పైగా వాహనాలు ఇరుక్కుపోయాయి. ఆదివారం బయటకు తీసుకురావటానికి వీలుపడలేదు. క్రేన్ సాయంతో జనాలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. వరద ఉధృతికి ఆరుకార్లు కొట్టుకుపోయాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.

**ఇబ్రహీంపట్నం రింగ్‌ను తాకిన కృష్ణమ్మ**

కృష్ణానదికి వస్తున్న వరదతో ఇబ్రహీంపట్నం మండలంలోని ఏటిపట్టు గ్రామాలతోపాటు విజయవాడ – హైదరాబాద్ పక్కన ఉన్న గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. దాములూరు, చిలుకూరు దొనబండ, కొటికలపూడి, మూలపాడు, జూపూడి, కిలేశపురం, గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. ఫెర్రీ మొత్తం నీట మునిగింది. ఇబ్రహీంపట్నం రింగ్‌కు కేవలం 10 అడుగుల దూరం వరకు వరద వచ్చి ఆగింది. మూలపాడు, కేతనకొండ, పశ్చిమ ఇబ్రహీంపట్నం వద్ద జాతీయ రహదారిపైకి వరద నీరు చేరుకుంది. వరద ముంపునకు గురైన ప్రాంతాల నుంచి ప్రజలు జాతీయ రహదారిపైకి చేరుకుని వంటలు చేసుకోవడం కనిపించింది. వందల మంది నిరాశ్రయులతో జాతీయరహదారి నిండిపోయింది.

# 26గేట్ల నుంచి సాగర్ నీటి విడుదల

### నాగార్జునసాగర్ 26 గేట్ల నుంచి దిగువకు కొనసాగుతున్న నీటి విడుదల



నాగార్జునసాగర్, కేతేపల్లి, మేళ్లచెర్వు, సెప్టెంబరు 2: నాగార్జునసాగర్‌లో ఓ వైపు జల సవ్వడి ఉండగా మరో వైపు పర్యాటకుల సందడి నెలకొంది. వరుస సెలవు దినాలు కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు కృష్ణమ్మ అందాలను తిలకించడానికి నాగార్జునసాగర్‌కు వచ్చారు. దీంతో సాగర్‌లో ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి వెళ్లే దారిలో భారీగా ట్రాఫిక్ నిలిచింది. నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువనుంచి 3,30,078 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా సోమవారం సాయంత్రానికి 884.40 అడుగులుగా (211.9572టీఎంసీలు) ఉంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు 10 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 4,73,630 క్యూసెక్కులు, కుడి గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 30,131 క్యూసెక్కులు, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 37,882 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు మొత్తం 5,41,643 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా సోమవారం సాయం త్రానికి 586.80 అడుగులుగా(304.4680 టీఎంసీలు) ఉంది. సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 6253 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,582 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం 26 క్రస్ట్ గేట్ల నుంచి 5,03,268 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 5,40,503 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుండగా ఎగువ నుంచి 5,41,643 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన వోడితల ప్రణవ్





**- వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఆదుకుంటాం.**
**- వరద నివారణకు అవసరమయ్యే చర్యలు తీసుకుంటాం.**

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ సెప్టెంబర్ 2: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను,వరద ప్రభావిత ప్రాంతాలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సందర్శించారు.
వరద ప్రభావిత ప్రాంతాలైన 15, 17 వార్డులోని మామిండ్లవాడను, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లతో కలిసి సందర్శించి,స్థానికులతో మాట్లాడారు.రాబోయే కాలంలో వరద నివారణకు అవసరమయ్యే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్,అధికారులతో మాట్లాడి వరద నివారణకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని కోరారు.వరద ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# పోషణ మాసాన్ని విజయవంతం చేయాలి

## ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలి.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 2)
హుజురాబాద్ ప్రతినిధి.

పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30 వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.నెల రోజుల పాటు నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలని అన్నారు.
ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు,కిశోర బాలికలు, చిన్నారులు తీసుకోవలసిన పోషకాహారం గురించి వివరించే ప్రదర్శనలు,సమావేశాలు, ర్యాలీలు,మేళా వంటివి ఏర్పాటు చేయాలన్నారు.ఆశ,ఏఎన్ఎం, అంగన్వాడిటీచర్లు,గ్రామైక్య సంఘాల సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు పోషణ్ మహాలో పాలుపంచుకోవాలని అన్నారు.
అన్నప్రాసన,సీమంతం,వంటల పోటీలు,ఆటలు,కథ నాటకం, బేబీ షో వంటి కార్యక్రమాల ద్వారా



పోషకాహారం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.జిల్లాలో నిర్వహిస్తున్న శుక్రవారం సభలోను పోషన్‌మహాకార్యక్రమాలనునిర్వహించాలని ఆదేశించారు. శుక్రవారం సభ నిర్వహణకు గ్రామాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని ఎంపీడీవోలకు సూచించారు.అనంతరం పోషణ మహోత్సవం ప్రతిజ్ఞ చేసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్,జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత మెప్మా పిడి స్వరూపారాణి,అడిషనల్ డిఆర్డిఓ సునీత,డిటిడిఓ జనార్ధన్,జిల్లాపంచాయతీ అధికారి రవీందర్ పాల్గొన్నారు.

# తొగట సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ చిన్నాబత్తిని బాలరాజు ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా
సెప్టెంబర్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి:-యూనివర్సల్ తోగట సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి లో జరిగిన ఎన్నికల బరిలో డాక్టర్ చిన్న బత్తిని బాలరాజు తన సమీప అభ్యర్థి పసల శౌరి మీద 286 ఓట్ల మెజార్టీతో గెలుపొందినారు.ఎన్నికల కమిటీ సభ్యులు అధికారికంగా గెలుపు నియామక పత్రమును అందించినారు.గెలుపొందిన డాక్టర్ చిన్నబత్తిని బాలరాజు రాష్ట్ర అధ్యక్ష పదవిలో మూడు సంవత్సరాలు పదవిని నిర్వహిస్తారు.ఈ సందర్భంగా తొగట సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాలు తొగడ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని,ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తన సభ్యులతో కలిసి నెరవేరుస్తానని తెలిపారు.ఇచ్చిన హామీలతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# వర్షాలు దాటికి కూకట్ పల్లిలో అల్లకల్లోలం అయిన అల్లాపూర్ డివిజన్ ప్రాంతం.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:02) కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన అల్లాపూర్ డివిజన్ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాళాలు పొంగి పొర్లుతూ అక్కడి ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారడంతో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా పరిశీలించి స్థానిక జోనల్ కమిషనర్ కి కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రజలు అక్కడ పడుతున్న ఇబ్బందులను చూసి స్థానిక కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా చలించి పోయారు,
స్వార్థంతోకొంతమందినాయకులు చేస్తున్న తప్పిదాలవలన ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని, గతంలో జరిగినతప్పులుపునరావృత్తం కాకుండా చూసుకుంటామని బండి రమేష్ స్థానిక ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు సుమారు 1500 మందికి భోజన సదుపాయం



కల్పించడంతో అక్కడి స్థానిక ప్రజలు లిబండి రమేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు షేర్ సతీష్ రెడ్డి, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరావు, దళిత రత్న మేకల మైఖేల్, రాజేష్ యాదవ్, సుబ్బు, నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు గొడుగులు పంపినీ చేసిన

## రాఘవేంద్ర లిటిల్ హాండ్స్ పాఠశాల యజమాన్యం

ఖానాపూర్ నియోజకవర్గం
(జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 2
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా చిరు వ్యాపారులకు, రాఘవేంద్ర లిటిల్ హాండ్స్ పాఠశాల ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు. సోమవారం జన్నారం రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ గొడుగులను జన్నారం పట్టణ బస్టాండ్, అంబేద్కర్ చౌక్ లలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్ల పక్కన కూర్చుని తోటల్లో పెంచిన కూరగాయలను అమ్ముకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులందరికీ గొడుగులను పంపిణీ చేయడం జరిగిందని ఇబ్బందులు పడుతున్న వారికి సహాయం చేయడం కోసం పట్టణ చిరు వ్యాపారస్తులకు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్, మాజీ జన్నారం జడ్పీటీసీ ఎర్ర





చంద్రశేఖర్ తెలిపారు.
ప్రజాలకు అవసరం ఉన్నప్పుడు మాత్రమే ఇంటి నుండి బయటికి రావాలని, వర్షాలు కురిసే రోజులలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి, సదాశివ, రాహూల్, తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ నియోజకవర్గంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు.

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.02.
గుడివాడ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు...
పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు.... ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్న టిడిపి...జనసేన పార్టీ నాయకులు
అభిమాన నేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు నాడు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్న టిడిపి నేతలు....
గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా డిప్యూటీ సీఎం... పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు,చేకూరు జగన్ ఉత్సాహంగా పాల్గొన్నారు...

**జనసేన ఇంచార్జ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో....**

గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నెహ్రూ చౌక్ సెంటర్లో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు కేక్ కట్ చేసి పార్టీ నేతలకు తినిపించారు...... వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న యువత జిందాబాద్ పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఏర్పాటుచేసి మొక్కలను ..... టిడిపి నాయకులు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సాయన రాజేష్, బిజెపి నాయకులు అంగడాల సతీష్,టిడిపి నాయకులు చేకూరు జగన్, పాల్గొన్నారు.అనంతరం నెక్స్ట్ థియేటర్ వద్ద జరిగిన వేడుకల్లో నాయకులు పాల్గొన్నారు.

**జనసేన నాయకులు కందులరవి ఆధ్వర్యంలో.....**

జనసేన నాయకులు ఇమేజ్ రవి ఆధ్వర్యంలో గుడివాడ క్లబ్ ప్రాంగణంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు ,రవితో కలిసి పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రముఖులను పార్టీ నాయకులు అభినందించారు. అనంతరం వ్యాసరచన, కిస్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సందు పవన్, కొదమల గంగాధర్, కోన కేశవ్, పులపా మహేష్, టిడిపి నాయకులు చేకూరు జగన్,తదితర నాయకులు పాల్గొన్నారు.

**తెలుగు యువత ఆధ్వర్యంలో....**

గుడివాడ పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో నెహ్రూ చౌక్ సెంటర్లో జరిగిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో టిడిపి నాయకులు పాల్గొన్నారు.వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు కేక్ కట్ చేశారు. వేడుకల్లో తెలుగు యువత నాయకులు పంచకర్ల మహేష్, తీర్లి రాజేష్ అడ్డాల నాని దేవరపల్లి దిలీప్ ఆకుల నాగ సుబ్రమణ్యం వరణ్ ,అరవింద్, చేకూరు జగన్ మోహన్ రావు,పెద్ద సంఖ్య యువత పాల్గొన్నారు.

**ఆర్యవైశ్య కళ్యాణమందిరంలో జనసేన నేతల ఆధ్వర్యంలో జరిగిన పవన్ పుట్టినరోజు వేడుకలు....**





జనసేన పార్టీ నాయకులు కోయిలాపు రాము, పంచకర్ల అమర్, కోనా కేశవ్ ఆధ్వర్యంలో గుడివాడ ఆర్యవైశ్య కళ్యాణ మందిర ప్రాంగణంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాలను ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జీ ,కామేపల్లి తులసి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్లో ఉచితంగా టోకెన్లను పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోకరకొండ బలరాం, టిడిపి నాయకులు చేకూరు జగన్,పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరు మండలంలో ఘనంగా జరిగిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు....**

**వేమవరంలో.....**

గుడ్లవల్లేరు మండల జనసేన,టిడిపి పార్టీల ఆధ్వర్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వేమవరం గ్రామంలో జరిగిన వేడుకల్లో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు రావి వెంకటేశ్వరరావు, బూరగడ్డ వేదవ్యాస్, గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు కొనకల్ల బుల్లయ్య, పిన్నమనేని బాబ్జి, కామేపల్లి తులసి బాబు, సందు పవన్ జనసేన నాయకులతో కలిసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించారు. మండల జనసేన అధ్యక్షుడు తోట చిన్నారి, జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, మండల టిడిపి అధ్యక్షుడు కోసరాజు బాపయ్య చౌదరి, చేకూరు జగన్,పెద్ద సంఖ్యలో టిడిపి జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

**వడ్లమన్నాడులో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు**

టిడిపి ,జనసేన నాయకులు ఆధ్వర్యంలో వడ్లమన్నాడు గ్రామంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కామేపల్లి తులసి బాబు వేడుకల్లో పాల్గొని పవన్ కళ్యాణ్ అభిమానులతో కలిసి పుట్టినరోజు కేక్ చేశారు. వేడుకల్లో భాగంగా వడ్లమన్నాడు గ్రామంలో నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించారు.పుట్టినరోజు వేడుకల్లో మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు నాయకులు గరికపాటి రాంబాబు,బాలాజీ,వెంకటేశ్వరరావు, చేకూరు జగన్ మోహన్ రావు, సందు పవన్,పలువురు జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**గుడివాడ పేదఎరుకపాడు యూత్ ఆధ్వర్యంలో....**

గుడివాడ పెద ఎరుకపాడు యూత్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో పాల్గొని పవన్ కళ్యాణ్ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకుడు కామేపల్లి తులసి బాబు కట్ చేశారు. వేడుకల్లో పెద్ద సంఖ్యల యువత పాల్గొన్నారు.

**యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో.....**

శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏజికే పాఠశాల అన్న క్యాంటీన్ వద్ద జరిగిన వేడుకల్లో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ముందుగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేక్ ను ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జీ ,కామేపల్లి తులసి బాబు..... ఎదవ సంఘ పెద్దలు కటారి రామ్ కుమార్, శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్ తో కలిసి కట్ చేశారు.
పుట్టినరోజు సందర్భంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులను మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్ అభినందించారు.ఉదయం నుంచి పెద్ద ఎత్తున జరిగిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. సినీ నటుడుగా పవన్ కళ్యాణ్ ఎంతగా కీర్తి గడించారో..... రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా తనదైన ప్రత్యేకత తో ఏపీ డిప్యూటీ సీఎం గా రాష్ట్ర అభివృద్ధికి పవన్ కళ్యాణ్ కృషి ఎనలేనిదని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పిన్నమినేని బాబ్జి , సందు పవన్ , సత్య సాయి కొనియాడారు.

# హైడ్రా ఇప్పుడు నిరుపేదల పాలిట శాపంగా మారింది.

కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం (సెప్టెంబర్:02)
కూకట్ పల్లి లో ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఉంటున్న నిరుపేద కుటుంబాలను భయభ్రాంతులకు చేస్తూ హైడ్రాధికారులు నోటీసులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని అలా చేస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ స్థానిక ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి హైడ్రా నోటీసులు ఇచ్చిన కుటుంబాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిశారు. స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఉంటూ జీవనం గడుపుకుంటున్న తమ కడుపును కొట్టి ఇండ్లను కూల్చి వేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా నివాసాలు ఉంటూ ఇండ్లు నిర్మించుకొని జీవించే నిరుపేద కుటుంబాలు హరిజన బస్తీ ప్రాంతాలలో ఇండ్లు కట్టుకొని నివాసాలు ఉండేవారని తెలిపారు. హమాలి పనులకు, కూరగాయ మార్కెట్లకు, కూలీలకు వెళ్లి కష్టం చేసుకుని జీవిస్తున్న నిరుపేద కుటుంబాలు జీవనం గడిపే ప్రాంతాలైన ఈ





కాలనీలలో కొంతమంది రిజిస్ట్రేషన్లు చేసుకున్న ఇండ్లకు సైతం హైడ్రాధికారులు నోటీసులు జారీ చేయడం బాధాకరమైన విషయమని తెలిపారు. హైడ్రాధికారులకు బడా బాబులు చెరువులు కుంటలు కబ్జాలు చేసి భవంతులు నిర్మించుకుంటే వాటిని కూలగొట్టడం మర్చిపోయి పేదవారు నివసించే ప్రాంతాలలో కూల్చివేతలు చేపట్టడం సరికాదన్నారు . కొంతమంది నాయకులు లీడర్లు చెరువు ప్రాంతాలలో ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని మళ్లీ వారే నిరుపేద కుటుంబాల పైన చర్యలు తీసుకోవాలని కోరడం హాస్యాస్పదమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిరుపేదలు నివసించే ప్రాంతాలలో హైడ్రా అధికారులు నోటీసులు ఇచ్చి ప్రజలను నిద్ర లేకుండా భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని ఇలాంటి చర్యలకు పాల్పడితే న్యాయస్థానానికి వెళ్లి పేద ప్రజల తరఫున న్యాయపోరాటం చేస్తామని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151

# కంగ్టి లో ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య పండుగ అన్ని కులమతాలకతీతంగ పాల్గొన్న గ్రామ ప్రజలు

కంగ్టి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 2 సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంతో పాటు చుట్టూ గ్రామాలు తుర్క వడగం,దేగుల వాడి, గజులపాడ్, చప్త, సుక్కల్ తీర్థ్, సిద్ధహంగిర్గా గ్రామాలలో సోమవారం నాడు సంప్రదాయాల ప్రకారం ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య పండుగ ను రైతులు, గ్రామస్తులు నిర్వహించారు, ఈ పండుగను గ్రామస్తులు ఈ రోజు ఎడ్ల కు స్నానం చేయించి వాటికి వివిధ రంగులతో అలంకరించి గ్రామంలోని హనుమాన్ దేవాలయం దగ్గర కు తీసుకోని వెళ్లి గ్రామ సంప్రదాయం ప్రకారం హనుమాన్ దేవాలయం చుట్టూ ఐదు ప్రదక్షణలు చేసి వారి ఇంటికి వెళ్ళిన తరువాత వాటిని పూజిస్తారు

ఈ సంప్రదాయం తరతరాలుగా అనవయితీ గా వస్తుందని,గ్రామ పెద్దలు తెలిపారు ఎన్ని యంత్రాంలు వచ్చినా కూడా మా ఈ ఎద్దులకు యంత్రాలు సాటి రావని రైతులు ప్రతి ఇంట్లో






అవులు, ఎద్దులు,వుంటే వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండుతాయి అని రైతులు ఆనందం వ్యక్త పరిచారు,

రైతులు ఈ పండుగ కు ఉపవాసం వుంటూ సాయంత్రం ఇంటి విధులలో తమ ఎడ్ల ను పూజించి నైవేద్యం పెట్టిన తరువాత భోజనం స్వికరిస్తారు. ఈ వేడుకలో గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు స్త్రీలు,పురుషులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏడ్ల ప్రదక్షిణలు తిలకించారు

# తండు కృష్ణయ్య గౌడ్ మృతి బాధాకరం -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్







జనసముద్రం సెప్టెంబర్ 02: డిండి :- నల్లగొండ జిల్లా డిండి మండలం బొగ్గుల దోన గ్రామానికి చెందిన తండు కృష్ణయ్య గౌడ్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం గ్రామంలో కృష్ణయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజీనేని వెంకటేశ్వరరావు,గిరమోని శ్రీనివాస్,గొడుగు వెంకటయ్య,బొడ్డుపల్లి జయంత్, ప్రశాంత్ రావు,బొల్లె శైలేష్,గుర్రం సురేష్,వెంకటేష్,ఎండి బాషిత్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని గోనబోయినపల్లి,ప్రతాప్ నగర్ గ్రామాలకుచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను రవీంద్ర కుమార్ పరామర్శించారు.

# ట్రాన్స్ఫార్మర్ పై ఫిర్యాదు వెంటనే స్పందించిన కార్పొరేటర్ కొలుకుల జగన్




కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:02)
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోనీ మాగ్దూంనగర్ పోచమ్మ గుడి దగ్గర ఉన్నటువంటి 100 కెవిఎ కరెంటు ట్రాన్స్ఫార్మర్ వోల్టేజ్ తగ్గటం వలన ప్రతిసారి కరెంటు పోవడం జరుగుతుంది. కాబట్టి పోచమ్మ గుడి దగ్గర ఉన్నటువంటి ప్రజలు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. కార్పొరేటర్ సంబంధిత అధికారి ఏఈ. రాధాకృష్ణారెడ్డి తో కలసి మాట్లాడి 160 కె.వి.ఎ ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాయి విఘ్నేష్ , స్.ల్.ఎ టి.వేణుగోపాల్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# కురవి మండలంలోని మోదుగులగూడెం గ్రామాల్లో వరద ప్రాంతాలను పరిశీలించని కురవి మండల కాంగ్రెస్ నాయకులు.



జనసముద్రం (డోర్నకల్ డివిజన్)
డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండలం మోదుగులగూడెం గ్రామాల్లో ఆదివారం రాత్రి మూడు గంటల నుండి పలు ప్రాంతాలను వరదలు ముంచెత్తడంతో ఇండ్లలోకి నీళ్ళు చేరడంతో ఇక్కడికి వెళ్ళాలి దిక్కుతోచక భయంతో తలదాచుకున్నారు. అన్ని గ్రామాల్లో తిరిగిన నాయకులు కొరివి మండలంలోని అతి భీకరంగా కొట్టుకపోయిన గ్రామం మోదుగుల గూడెం, ప్రభుత్వాధికారులు వచ్చారుగాని ఏ రాజకీయ నాయకుడు వీళ్లను పరామర్శించడానికి రాలేదు ఇళ్లల్లోకి నీరు పోయి బియ్యం లేక చిన్న పిల్లలు ఆకలితో అల్లాడిపోతున్న పట్టించుకోని రాజకీయ నాయకులు ఊళ్లో ఇంత మంది లీడర్ ఉన్న ఏ ఒక్కరైనా వారు బాధేనా అడిగి తెలుసుకోలేదు రాత్రి మూడు గంటల సమయంలో కురవి మండల తాసిల్దారు వచ్చి అక్కడ పరిరక్షించాడు. అనంతరం ఉదయం గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది మీరందరూ వాడవాడ తిరుగుతూ ఎలా ఉందో తెలుసుకున్నారు ఆ తరువాత మధ్యాహ్నం భోజనం తయారు చేసి అందరికీ ఇచ్చారు ఇప్పుడైనా ప్రభుత్వం గుర్తించి డోర్నకల్ నియోజకవర్గంలో కురవి మండలంలోని మోదుగుల గూడెం గ్రామంలో అతి భయంకరంగా వరద వచ్చిందని సీఎం గారి దృష్టికి తీసుకెళ్లాలని గ్రామస్తులందరూ కోరుతున్నారు.

# స్వామి రామానందతీర్థ సంస్థను సందర్శించిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలంలోని స్వామి రామానందతీర్థ ఇనిస్టిట్యూట్ ను జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండాగే సందర్శించారు.వృతి విద్యా కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు.కోర్సులకు సంబంధించిన అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు.వృతి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం సాధించాలని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థుల వసతి గృహాలలో వారికి అందిస్తున్న భోజన వసతి సౌకర్యాలను పరిశీలించారు.

# ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ జన్మదిన వేడుకలు పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 2, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.
ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం మాచర్ల పరిసర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్లో జనసేన పవన్ అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొని పవన్ కళ్యాణ్ జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లోని సేవాభావాలు ప్రజలకు ఎంతో మేలు చేయాలని తపన ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ అభిమానులకు, జనసేన కార్యకర్తలకు, వీర మహిళలకు కేకును పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బూసా రామాంజనేయులు, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, షేక్ జానీ బాబు, జనసేన నాయకులు మదీన్ లాల వినోద్, రాజు, అనిల్ ,చైతన్య, రవి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తో కలిసి సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:02)
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 124 డివిజన్ పరిధిలోని వర్ష ప్రభావిత ప్రాంతాలైన ఆల్విన్ కాలనీ ఫేస్ 2, ధరణి నగర్, షిరిడి నగర్, ఎల్లమ్మబండ, అంబెద్కర్ నగర్ మరియు అంబిర్ చెరువు పరిసర ప్రాంతాలలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పర్యటించి భారీ వర్షం కారణంగా ముంపుకు గురైన మరియు విరిగిపడిన భారీ వృక్షాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మెరకు అప్రమత్రంగా ఉండలని అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా భారీ వర్షాల కారణంగా ప్రజలు, ప్రతి కాలనీ వాసులు, తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకి రావొద్దు అని అన్నారు. ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జిహెచ్ఎంసి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు



అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని అన్నారు. అధికారులు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని అన్నారు. అదేవిధంగా వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తెలియచేసారు. కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు





జన సముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి సెప్టెంబర్ 2 విజయ రాఘవపురం గ్రామములో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు

కాంగ్రెస్ పార్టీపఅధ్యక్షులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవరణలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం కొరకై ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని వేల కిలోమీటర్లు పాదయాత్రచేస్తూ ప్రతి గ్రామానికి వెళ్లి బడుగు బలహీన వర్గాల ఆపదలను తెలుసుకొని కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకుపోయి ఏవైతే హామీ ఇచ్చారు. అవన్నీ నెరవేర్చుకై అధికారం ఇచ్చిన వెంటనే మొట్టమొదట రైతుల రుణమాఫీని ఏ కాలంలో చేసినఘనత ఆయనకి తక్కింది అంతేకాకుండా రాష్ట్రంలో పేద బడువు బలహీన వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా విద్యను మరియు వైద్యమును అందుబాటులో ఉండే విధంగా వైద్యానికి సంబంధించి 108 అంబులెన్స్ ను ప్రవేశపెట్టి ప్రజల మందలను పొందారు అలాగే పేద విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండే విధంగా ఫీజు రియంబస్ పెట్టి యువతకు మేలు కల్పించారు. ఇందిరమ్మ ఇల్లుపేరుతో పేదలకు గ్రామ గ్రామాన వారికి రుణం ఇచ్చుకుంటూ ముందుకు పోయారు అలాగే రాబోయే రోజుల్లో ఈరోజు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పుతో ముందుకు పోతున్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతంకై రాబోవు స్థానిక సంస్థల్లో కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి నాయకత్వంలోప్రతి ఒక్కరు పనిచేస్తూ ఇప్పటివరకు ఆరు ఆరు గ్యారెంటీలను ప్రజల ముందుకు తీసుకుపోతూ ముందుకు వెళ్లరని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సుంకర్ పిచ్చయ్య, లక్ష్మీనారాయణ ప్రవీణ్ సుంకరి వెంకటేశ్వర్లు క్రియాశీల సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నీటి కొరత సమస్యను త్వరితగతిన పరిష్కరించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:02)
బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ బస్తి వాసుల నీటి కష్టాలను తీర్చేందుకు గత నెల ఆగస్టు 30'వ తేదిన ఇంద్రానగర్ సంక్షేమ సంఘం వారి కోరిక మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంద్రనగర్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో వాటర్ బోర్ వేయించారు, సమస్యపై వెంటనే స్పందించి నిర్ణయం తీసుకున్నందుకు అలాగే వాటర్ బోర్ విజయవంతం అవడంతో ఇంద్రనగర్ బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంటికి వచ్చి ధన్యవాదాలు తెలియజేసి సన్మానించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ పదవిలో ఉన్న లేకున్నా, అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా సేవే లక్ష్యంగా స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు ఆశయ సాధనకై పనిచేస్తా అని తెలియజేశారు, అలాగే ఇంద్ర నగర్ బస్తీ వాసులో



మరికొన్ని సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగింది వాటిని కూడ తొందరలోనే పరిష్కరిస్తానని బస్తివాసులకు భరోసా ఇచ్చారు,ఈ కార్యక్రమంలో ఇంద్ర నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గిరి సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.అర్జున్, కోశాధికారి రాజు,సభ్ తదితరులు పాల్గొన్నారు

# వాగులో కొట్టుకుపోయిన యువకున్ని పరామర్శించిన మంత్రి వర్యులు సీతక్క



మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్
రిపోర్టర్ గంగారం సెప్టెంబర్2
గంగారం మండల కేంద్రానికి చెందిన చు ంచ శివ అనే యువకుడు తన సొంత పని నిమిత్తం నర్సంపేట వెళ్లి వస్తున్న క్రమంలో కొత్తగూడ దగ్గర గాదె వాగు లో కొట్టుకుపోయిన యువకున్ని పోలీసు సిబ్బంది మరియు రెవెన్యూ అధికారులు తాడు సహాయంతో జనగాం పాపారావు కాపాడిన విషయం తెలుసుకొని ఆ యువకున్ని బాగోగులు అడిగి ఈ రోజు మంత్రి వర్యుల సీతక్క పరామర్శించారు .వర్షాకాలంలో ఎవరు కూడా వాగులు బ్రిడ్జు దాటడానికి ప్రయత్నించ వద్దని చూచించారు.అలాగే గంగారం మండలం కేంద్రంలో గల గిరిజన పాఠశాల ప్రహరీ గోడ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోవడంతో మంత్రి వర్యులు డా.సీతక్క పరిశీలించి అమ్మాయిల పాఠశాల ప్రహరీ కాబట్టి వెంటనే పునర్మిన్చాలని అధికారులను ఆదేశించారు అనంతరం పాఠశాలను సందర్శించారు విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారువిద్యార్థులకుమంచి భోజనం అందించాలని చూచించారు.విద్యార్థులకు జ్యారాలు వస్తె వెంటనే హాస్పిటల్లో చూపించాలని ఉపాధ్యాయులకు చెప్పారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram